# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 11 ఏప్రిల్, 2026 | సంపుటి : 05 / సంచిక : 67/ పేజీలు : 12 / వెల : రూ.5/-




రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు..




మిశ్రమంగా బంగారం, వెండి ధరలు



భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం..

## ప్రధానికి ఆహ్వానం!

**అమరావతి:** విజయనగరం జిల్లాలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ప్రధాని మోదీకి ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికినట్లు సమాచారం. జులై 5 లేదా 8, ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమయం ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. విమానాశ్రయ నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని జీఎంఆర్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు

2

రూ.9.36 లక్షల కోట్ల

## పెట్టుబడులు..!!

**9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి**



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన

భావితరాల కోసం...మహిళా...

# రిజర్వేషన్ బిల్లు..!!

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. విపక్షాలు బిల్లుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని ప్రధాని మోదీ కోరారు.

## అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని మోదీ పిలుపు

- పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభం
- విపక్షాలు బిల్లుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి
- ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల
- పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలి
- 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతివ్వాలి
- ఈ మార్పులు భారతదేశవ్యాప్తంగా ఉన్న మహిళల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయి
- భారతదేశ జనాభాలో సగం మంది మహిళలేనని, దేశ అభివృద్ధిలో వారిది కీలక పాత్ర
- వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే మాతృశక్తిని, నారీశక్తిని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేయాలి
- ప్రజాస్వామ్యం కాలక్రమేణా సమ్మిళితం అవుతుందని ఇలాంటి సందర్భాలు చాటిచెబుతాయి


2 లో




పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. విపక్షాలు బిల్లుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని

‘కొత్త పలుకు’పై వైసీపీ వ్యాఖ్యలు..

## కేబినెట్‌లో చర్చ.. సీఎం ఫైర్

- ‘కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు’
- వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు...
- ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు
- క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తాం...
- వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు..
- ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు
- క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తాం
- బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు
- ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలి

ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకుపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏపీ కేబినెట్‌లో చర్చ జరిగింది. వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయని సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు.




**అమరావతి :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ‘కొత్త పలుకు’పై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో (AP Cabinet) చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ‘కొత్త పలుకు కాదు... ఇక పలుకే ..2వ పేజీలో




## పడవ బోల్తా..
## 10 మంది మృతి

**ఉత్తరప్రదేశ్ మథుర సమీపంలోని యమునా నదిలో యాత్రికులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో పది మంది యాత్రికులు మృతి చెందారు. పలువురు నదిలో గల్లంతయ్యారు.**


**లక్నో :** ఉత్తరప్రదేశ్ మథుర సమీపంలోని యమునా నదిలో యాత్రికులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 10 మంది మృతి చెందారు. పలువురు యాత్రికులు నదిలో గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని.. అవి కొనసాగుతున్నాయని జిల్లా మేజిస్ట్రేట్ సీపీ సింగ్ వెల్లడించారు. మథుర సమీపంలో ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఈ పడవ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం 2.45 గంటలకు కేసీ ఘాట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. పంజాబ్‌లోని లూథియానా నుంచి రెండు బోట్లలో భక్తులు వస్తున్నారన్నారు. సహాయక చర్యల్లో భాగంగా 13 మందిని రక్షించామన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమాచారం అందగానే వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు

కార్యదర్శుల పనితీరుపై...

# సీఎం చంద్రబాబు అసంతృప్తి..!!

- కేబినెట్ భేటీ ప్రారంభమైనప్పటికీ.. అజెండా మాత్రం మంత్రులకు రాలేదు
- అజెండా ముందే వస్తే.. స్టడీ చేసుకొని కేబినెట్‌కు వచ్చే వీలుండేది
- సీఎం స్పందిస్తూ వ్యవస్థలు ఉపయోగపడాల్సిందిపోయి.. క్లిష్టంగా మారుతున్నాయి
- గతంలో కార్యదర్శులు సందేహాలు నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారు..
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటలకు పైగా మంత్రివర్గ సమావేశం సాగింది
- డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం సూచించారు
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో తక్కువ డీమ్డ్ వర్సిటీలు ఉన్నాయి
- ప్రభుత్వ కార్యక్రమాలను మంత్రులు బాధ్యతగా తీసుకోవాలి
- జలధారకు ఉపాధి హామీ నిధులొచ్చేలా కార్యాచరణ చేపట్టాలి
- వీలైనన్ని సూర్యఘర్, పీఎం కుసుమ్ కనెక్షన్లు ఇవ్వాలి
- వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలి

**అమరావతి:** వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ ప్రారంభమైనప్పటికీ.. అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే.. స్టడీ చేసుకొని కేబినెట్‌కు వచ్చే వీలుండేదని అభిప్రాయపడ్డారు. దీనిపై సీఎం స్పందిస్తూ వ్యవస్థలు ఉపయోగపడాల్సిందిపోయి.. క్లిష్టంగా మారుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. గతంలో కార్యదర్శులు సందేహాలు నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటలకు పైగా మంత్రివర్గ సమావేశం సాగింది. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో తక్కువ డీమ్డ్ వర్సిటీలు ఉన్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలను మంత్రులు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. కూటమి ఎమ్మెల్యేలు కూడా ఇదే అనుసరించాలని తెలిపారు. జలధారకు ఉపాధి హామీ నిధులొచ్చేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వీలైనన్ని సూర్యఘర్, పీఎం కుసుమ్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.



# సంపాదకీయం

## బాబోయ్ ఇవేం ఎండలు..

### అప్పుడే 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు!

**తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే భానుడు భగభగలాడుతున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు సూర్యుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటుతున్నాయి..**



**హైదరాబాద్ :** ఏప్రిల్ నెలారంభంలోనే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచే భానుడు భగభగలాడుతున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు సూర్యుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని దాదాపు 20 జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే ఈ సారి అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు పేర్కొంది. నిన్న ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5 డిగ్రీలు, నల్లగొండ జిల్లా నేరడుగొమ్మలో 41.5 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4 డిగ్రీలు, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2 డిగ్రీలు, వరంగల్ జిల్లా సంగెంలో 41.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైందని వెల్లడించింది. గురువారం కూడా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పగటి సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

**ఏపీలో వాతావరణం ఇలా..** అటు ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణం చోటు చేసుకుంటుంది. మధ్యాహ్నం వరకు ఎంత తీక్షణంగా ఉంటుంది. సాయంత్రం నాటికి వానలు కురుస్తున్నాయి. తూర్పుగోదావరిలోని పలు ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైంది. మరోవైపు రాయలసీమ జిల్లాల్లో ఎండ తీవ్రత, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. పల్నాడులో 42.2 డిగ్రీలు, చిత్తూరులో 42.1డిగ్రీలు, నంద్యాలలో 41.9డిగ్రీలు, కడపలో 41.8 డిగ్రీలు, అనంతపురంలో 41.7 డిగ్రీలు, కర్నూలులో 41.6 డిగ్రీలు, ప్రకాశం జిల్లాలో 41.5 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### ఆ దేవుడే మీతో కలిసి పని చేయమని పంపాడంటూ..

## కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భావోద్వేగం!

**కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పిన సీనియర్ నేత జీవన్ రెడ్డి కారు పార్టీలో చేరబోతున్నారు. గులాబీ కండువ కప్పుకోనున్నట్టు ఇప్పటికే స్పష్టం చేసిన జీవన్ రెడ్డి.. శుక్రవారం (ఏప్రిల్ 10) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కలిశారు. ఎర్రవల్లికి చేరుకున్న జీవన్ రెడ్డికి కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ పార్టీ నేతలు స్వాగతం పలికారు.**



కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పిన సీనియర్ నేత జీవన్ రెడ్డి కారు పార్టీలో చేరబోతున్నారు. గులాబీ కండువ కప్పుకోనున్నట్టు ఇప్పటికే స్పష్టం చేసిన జీవన్ రెడ్డి.. శుక్రవారం (ఏప్రిల్ 10) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కలిశారు. ఎర్రవల్లికి చేరుకున్న జీవన్ రెడ్డికి కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఇక ఫామ్‌హౌస్‌లో తనను కలిసిన జీవన్‌రెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు కేసీఆర్. శాలువాతో జీవన్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఆ దేవుడే మీతో కలిసి పని చేయమని నన్ను పంపాడంటూ కేసీఆర్‌తో అన్నారు. కాసేపు మాట్లాడిన తరువాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్‌కు ఆహ్వానించారు కేసీఆర్. అంతకుముందు టీవీ9తో మాట్లాడిన జీవన్ రెడ్డి 2014లోనే కేసీఆర్‌తో కలిసి రాజకీయ ప్రయాణం చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. కానీ నాడు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కాంగ్రెస్‌లోనే కొనసాగానన్నారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ వార్షికోత్సవం ఉండటంతో.. ఆలోపే పార్టీలో జీవన్ రెడ్డి చేరిక ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. కేసీఆర్‌ను కలిసి చర్చలు జరిపిన జీవన్ రెడ్డి ఎప్పుడు అధికారికంగా బీఆర్ఎస్ కండువా కప్పుకునే తేదీని ఖరారు చేశారు. ఏప్రిల్ 20న జీవన్ రెడ్డి అధికారికంగా గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. జగిత్యాలలో భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నారు. ఇందుకు సంబంధించిన సభాస్థలి, ఏర్పాట్లను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎల్. రమణ, విద్యాసాగర్ రావు పరిశీలన చేయనున్నారు. ఇదిలావుంటే, కాంగ్రెస్‌తో 40ఏళ్ల ప్రయాణానికి ముగింపు పలికిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి.. దీ-హాలో చేరాలని నిర్ణయించుకున్నారు. అయితే, ఫ్యూచర్‌పై ఆయన తీసుకున్న నిర్ణయం.. పొలిటికల్‌గా నిప్పులు రాజేస్తోంది. అయితే, కాంగ్రెస్‌కు బద్ధ వ్యతిరేకిగా ఆవిర్భవించిన టీడీపీతో రాజకీయ ప్రస్థానం మొదలెట్టిన జీవన్‌రెడ్డి.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో కరుడుగట్టిన హస్తం వాదిగా మారిపోయారు. అలాంటి నాయకుడు ఇప్పుడిలా.. పార్టీ మారాలనే నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చకు దారితీసింది. అసలు కాంగ్రెస్‌లో జీవన్‌రెడ్డికి ఏం తక్కువైందన్నది ఆ పార్టీ నేతలు అడుగుతున్న ప్రశ్న. అందుకు సీనియర్ నేత సైతం అదే తరహా సమాధానాలు సంధిస్తున్నారు. జీవన్‌రెడ్డి మాత్రం.. కాంగ్రెస్‌తో ఇన్నేళ్ల ప్రయాణంలో.. మనోవ్యథ తప్ప మిగిలిందేంటని ప్రశ్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక... అసలు కాంగ్రెస్ పక్కకు పోయి, నిజమైన కార్యకర్తలకు తీరని ద్రోహం జరిగిందంటూ.. తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉంటూ పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలకు అన్యాయం చేసి... కొత్తవారిని అందలం ఎక్కించారని... తమను ఘోరంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు పార్టీలో తనపట్ల రెస్పెక్టే లేకుండా వ్యవహరించారని చెబుతున్నారు. దీనివల్ల మానసిక వేదన అనుభవించానని జీవన్ రెడ్డి అంటున్నారు. మొత్తానికి, జీవన్ రెడ్డి రాజకీయ ప్రయాణం.. అభిమానం, అవమానం కలగలసిన గతస్మృతులతో ముడిపడి మంటలు పుట్టిస్తోంది. మరి, ఆయన కొత్త జర్నీ ముమ్ముందు ఎలా సాగుతుందో చూడాలి.

# మిశ్రమంగా బంగారం, వెండి ధరలు

**ఏప్రిల్ 10, 2026 నాటి బులియన్ మార్కెట్ వివరాల ప్రకారం బంగారం, వెండి ధరలు మిశ్రమంగా ఉన్నాయి. వెండి ధరలు నేడు స్వల్పంగా తగ్గగా, బంగారం ధరలు దాదాపు స్థిరంగా కొనసాగుతున్నాయి.**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ ఒప్పందంపై ఉన్న అనిశ్చితి వల్ల పెట్టుబడిదారులు కొంతమేర బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. అటు, అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ విలువలో మార్పులు నేరుగా పసిడి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఇక, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వెండి ధరలో స్వల్ప తగ్గుదల కనిపించింది. ఏప్రిల్ 10, 2026 నాటి బులియన్ మార్కెట్ వివరాల ప్రకారం బంగారం, వెండి ధరలు మిశ్రమంగా ఉన్నాయి. వెండి ధరలు నేడు స్వల్పంగా తగ్గగా, బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంతోపాటు, దేశంలోని ప్రధాన




నగరాల్లో ఈరోజు ధరలు ఎలా ఉన్నాయనే విషయానికొస్తే, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం హైదరాబాద్ లో రూ. 1,51,470 ఉంది. నిన్నటితో పోలిస్తే (రూ. 1,51,480) రూ. 10 మేర తగ్గింది. **దేశంలోని ప్రముఖ నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధరలు ఇలా ( 10 గ్రాములు) ఉన్నాయి:** హైదరాబాద్: రూ.1,51,470 విజయవాడ: రూ.1,51,480 విశాఖ పట్నం: రూ.1,51,480 ముంబై: రూ.1,51,470 బెంగళూరు: రూ.1,51,470 ఢిల్లీ: రూ.1,51,620 చెన్నై: రూ.1,52,720 కేరళ: రూ. 1,51,470 ఇక వెండి కిలో రూ. 2,59,900 గా ఉంది.

### 'కొత్త పలుకు'పై వైసీపీ వ్యాఖ్యలు..

## కేబినెట్‌లో చర్చ.. సీఎం ఫైర్

**(మొదటిపేజీ తరువాయి)** ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. 'లేపేస్తాను అని అంటున్నారు... వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు' అని సీఎం అన్నారు. క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

**కేబినెట్ అజెండా లీక్‌పై చర్చ...** కేబినెట్ అజెండా లీక్ అవుతున్న విషయంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. 'కేబినెట్ అజెండా బయటకు వెళ్తుంది. అందరం బాధ్యతగా ఉండాలి. చాలా ముఖ్యమైన విషయాలు ఉంటాయి... ముందు మన వద్దకు వస్తుంది' అని సీఎం అన్నారు. గతంలో బడ్జెట్ లీక్ అయితే 30 మంది మంత్రులు రాజీనామా చేశారని, ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు..!!

**(మొదటిపేజీ తరువాయి)** శుక్రవారం క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు.

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం.... సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ (ఓశాట్) సౌకర్యం.... సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపు... ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం... ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

### మహిళల జోలికొస్తే అదే చివరి రోజు: మంత్రి సవిత..

**కడప:** జిల్లాలో విద్యార్థిని హత్య కేసు ఉదంతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఓ బాలికను ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా గొంతు కోసి హతమార్చడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమపేరుతో బాలికను హత్య చేశాడని తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యారు. విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన బాలిక హత్యకు గురికావడం మనసును కలిచివేస్తోందని చెప్పారు. బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇంకెవరూ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి మంత్రి సవిత భరోసా కల్పించారు. నిందితుడు ఎంతటి వాడైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మహిళలు, బాలికల పట్ల ఉన్మాదుల్లా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. మహిళలపై సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని ఆగ్రహించారు. కూటమిది మహిళా పక్షపాత ప్రభుత్వమని అన్నారు. యువత బాధ్యతతో మెలగాలని.. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మగ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఈరోజు జరిగింది. ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్, అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేధించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో గొంతు కోసి మరీ దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం గంటల వ్యవధిలోనే నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## పడవ బోల్తా.. 10 మంది మృతి

**(మొదటిపేజీ తరువాయి)** చేపట్టామని జిల్లా మేజిస్ట్రేట్ సీపీ సింగ్ వెల్లడించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బోటులో 25 నుంచి 30 మంది యాత్రికులు ఉన్నారన్నారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం, జాతీయ విపత్తు స్పందన దళంతోపాటు 50 మంది ఈతగాళ్లు సహాయక చర్యల్లో పాల్గొన్నారని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. మరోవైపు బలమైన గాలుల కారణంగా నది మధ్యలో ఉన్న పడవ తీవ్రంగా ఊగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో వేగం పెరిగిన పడవ వంతెనను ఢీ కొట్టి బోల్తా పడిందని డీఎం సీపీ సింగ్ తెలిపారు.

### భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం..

## ప్రధానికి ఆహ్వానం

**(మొదటిపేజీ తరువాయి)** తెలుస్తోంది. జూన్ 30 లోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఇప్పటికే కేంద్రం నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. మరోవైపు ఆనందపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ అలైన్‌మెంట్ ఖరారు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రానున్న 45 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయనున్నట్లు సమాచారం. భోగాపురం విమానాశ్రయ అనుసంధానం కోసం విశాఖ నుంచి డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. గతంలో మెట్రో కోసం రూపొందించిన డీపీఆర్‌లో సవరణలు చేసి.. కేంద్రానికి రైట్స్ సంస్థ పంపినట్లు సమాచారం. విమానాశ్రయ అనుసంధాన రోడ్లకు అవసరమైన రక్షణ, అటవీ వన్యప్రాణి శాఖల నుంచి అనుమతుల కోసం ప్రతిపాదనలను రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపింది. బీచ్ రోడ్డును 16వ జాతీయ రహదారికి లింక్ చేసేందుకు అలైన్‌మెంట్ పూర్తి కావడంతో అధికారులు డీపీఆర్‌పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటుకు అవసరమైన ఇమిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ' ఏవియేషన్ గేట్‌వే'గా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

## రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు..

### కేంద్రాన్ని వివరణ కోరిన సుప్రీంకోర్టు

**రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టును శుక్రవారంనాడు విచారణకు స్వీకరించింది.**

**న్యూఢిల్లీ:** రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ)ను శుక్రవారంనాడు విచారణకు స్వీకరించింది. దీనిపై



సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం కేంద్రాన్ని వివరణ కోరింది. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏజెంట్లు ఇచ్చిన హామీలతో టూరిస్టు, స్టూడెంట్ ఇతర చట్టబద్ధమైన వీసాలతో వీరంతా రష్యా వెళ్లారని, అయితే వారి పాస్‌పోర్టులు, గుర్తింపు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని, వారి కదలికలపై ఆంక్షలు విధించారని, వీరిని ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనేలా ఒత్తిడి తెచ్చారని బాధిత కుటుంబాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వారి ఆచూకీ కోసం దౌత్యపరమైన చర్యలు తీసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి. ఉక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధంలో కొందరు గాయపడటం, మరికొందరు నిర్బంధంలో ఉన్నట్టు తమకు తెలిసిందని పిటిషన్లర తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిశీలించి కేంద్రం నుంచి సూచనలు తీసుకుంటామని కోర్టుకు తెలియజేశారు. అందుకు అంగీకరించిన ధర్మాసనం వారంలోగా నోటీసుకు జవాబివ్వాలని ఆదేశించింది. ఈనెలాఖరులో విచారణ చేపడతామని తెలిపింది.

# భావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు..!!

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రధాని మోదీ కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని ప్రధాని మోదీ కోరారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల ఎంపీలు హాజరు కావాలని మోదీ విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు ఆమోదానికి ఏకాభిప్రాయ సాధన కోసం – కృషిచేయాలంటూ అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మార్పులు భారతదేశవ్యాప్తంగా ఉన్న మహిళల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయని, వీటిని కేవలం శాసనపరమైన ప్రక్రియ అని పిలవడం తక్కువ చేసి చెప్పడమే అవుతుందని అన్నారు. అంతేకాకుండా, ఇది భారతదేశ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ధృవీకరణ అని ఆయన అన్నారు. భారతదేశ జనాభాలో సగం మంది మహిళలేనని, దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, వారి సాధికారత కోసం నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించడం వల్ల ఆర్థిక, సామాజిక జీవితంలో మహిళల భాగస్వామ్యానికి పునాదులు మరింత బలపడ్డాయని ఆయన అన్నారు. సమాజంలో మహిళల పాత్రకు అనుగుణంగా రాజకీయాలు, శాసనసభలలో వారి భాగస్వామ్యం లేకపోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రి... భావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు అన్నారు మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే మాతృశక్తిని, నారీశక్తిని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేయాలని మోదీ వీడియో సందేశం జారీ చేశారు. ప్రజాస్వామ్యం కాలక్రమేణా మరింత సమ్మిళితం అవుతుందని ఇలాంటి సందర్భాలు చాటిచెబుతాయన్నారు. ఇది సాధారణ శాసన ప్రక్రియ కాదన్నారు. దేశంలో కోట్లమంది మహిళల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. "కమిటీలు ఏర్పాటు చేశారు, బిల్లు ముసాయిదాలు ప్రవేశపెట్టారు కానీ అవి ఎన్నడూ కార్యరూపం దాల్చలేదు," అని ప్రధాని మోదీ అన్నారు. "కానీ శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే విస్తృత ఏకాభిప్రాయం అలాగే నిలిచి ఉంది. సెప్టెంబర్ 2023లో, పార్లమెంట్ అదే ఏకాభిప్రాయ స్ఫూర్తితో నారీ శక్తి వందన అధినియమ్‌ను ఆమోదించింది. నేను దానిని నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాలలో ఒకటిగా భావిస్తాను." అని ప్రధానమంత్రి తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఇదిలావుంటే, 2023లో కూడా పార్లమెంట్ ఉభయసభలు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాయి. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కి పెంచి, వాటిలో 273 స్థానాలను మహిళలకు కేటాయించడానికి వీలుగా మహిళా రిజర్వేషన్ చట్టంలో మార్పులు చేస్తున్నారు. 2011 జనాభా ఆధారంగా మహిళకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును తెస్తోంది. బిల్లులో కొన్ని మార్పులు చేయాలని విపక్షాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఓబీసీ , ముస్లిం, ఎస్సీ,ఎస్టీ వర్గాల మహిళలకు కోటా కల్పించాలని కోరుతున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసంపై కాంగ్రెస్ పార్టీ కూడా కీలక చర్చలు జరుపుతోంది. శుక్రవారం (ఏప్రిల్ 10) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్‌పై చర్చిస్తారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందరూ

# వినియోగించుకోండి

:డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు

**పామిడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పట్టణంలో ఉన్నటువంటి వాసవి కళ్యాణ మండపం నందు ఈనెల 12 లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నాము



మండలము పట్టణము ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల మాదిరిగానే ఇప్పుడు కూడా ఉచిత కంటి పరీక్షలు శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారు వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రావాల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు రంగవీర్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం సచివాలయంలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**నిడదవోలు ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** మండలం లోని తాళ్లపాలెం గ్రామ సచివాలయాన్ని ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన



ఈ తనిఖీలో సచివాలయంలో సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలు, టైమింగ్స్, మోమెంట్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించబో మని హెచ్చరించారు. కార్యాలయానికి సమయానికి హాజరై ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజలు సచివాలయానికి వచ్చేటప్పుడు అనవసరంగా వేచి ఉండకుండా, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగాప్రభుత్వ పథకాలు గ్రామస్థులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన సమాచారం, సేవలను పారదర్శకంగా అందించాలని, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో స్పష్టం చేశారు. గ్రామంలో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## రామలింగ చౌడేశ్వరి అమ్మవారికి

# భక్తి శ్రద్ధలతో పూజలు

**పులివెందుల ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు



నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం, కుంకు మార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరిఅమ్మవారు భక్తులకుదర్శన మిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.. ఈరోజు కాలాష్టమి సందర్భముగా ప్రత్యేక ఎరుపు రంగు దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిఅమ్మవారికి చీరవడిబయ్యము, కుంకు మార్చన, బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త ధనుంజయ్ మృతి

**నివాళులర్పించిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు**

**ధనంజయ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది : భాస్కర్ల చంద్రశేఖర్**

**మృతుడి కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేత**

**గోనెగండ్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలం లోని చిన్నమరివీడు గ్రామంలో టిడిపి కార్యకర్త ధనుంజయ్ (38) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. టిడిపి





పార్టీలో చురుగ్గా ఉన్న కార్యకర్త మృతి చెందడంతో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ మృతి చెందిన ధనుంజయ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ధనుంజయ్ భౌతికయని నివాళులర్పించారు. టీడీపి పార్టీ కొరకు నిబద్ధత పనిచేసిన కార్యకర్తని గుర్తు చేసుకున్నారు.పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మృతుడి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిరుపతయ్య, చిన్న మరి వీడు, టిడిపి గ్రామ అధ్యక్షుడు శ్రీను, టిడిపి మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు మానవత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు**

**వేంపల్లె ఏప్రిల్ 10సూర్య న్యూస్:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రేపు 12 వ తేదీ ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ మండల చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తిరుపతి కి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారిచే వేంపల్లి పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో మలేరియా , టైఫాయిడ్, డెంగ్యూ , చికెన్ గున్యా మొదలగు విష జ్వరాలకు , గుండె సంబంధిత సమస్యలు , నెమ్ము ,





క్షయ వ్యాధి , మూర్ఛ వ్యాధి, జీర్ణకోశ వ్యాధులు, నరాల బలహీనత , కామెర్లు, మూత్రపిండం వ్యాధులు , పాముకాటు, పాయిజన్ కేసులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. దగ్గర చూపు , దూరపు చూపు సమస్యలు , కంటి ఫోరం, కంటి శుక్లము ఉన్న యెడల ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడునని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు , గర్భాశయ సంబంధిత వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడునని, మరియు అన్ని రకముల స్త్రీ వ్యాధులపై అవగాహన కల్పించబడునని తెలిపారు. రైయిన్ ఫైన్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డా. యస్. శివ కృష్ణ, డా. అపర్ణ లు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వేంపల్లి పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిబిరానికి హాజరయ్యే వారు తమ ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు మానవతా చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి 9502485242, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు 9849804120 సెల్‌ఫోన్ నంబర్ లను సంప్రదించాలని యోగీశ్వర బాబు తెలిపారు.

## ఘటిక సిద్దేశ్వరం వరకు భారీ బైక్ ర్యాలీ

**సీతారామపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన సీతారామపురం మండలంలోని ఘటిక సిద్దేశ్వర క్షేత్రంలో (నేడు,రేపు, ఎల్లుండి)



శుక్ర ,శని, ఆదివారాలలో శ్రీరామ్ బాల సుబ్బరాయుడు శ్రేష్ఠి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అగస్త్యేస్వర శివలింగము, నంది, సింహ వాహనములు , శిఖర ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గట్టుపల్లి శివకుమార్ శర్మ, ఆలయ ప్రధాన పూజారి ఉమామహేశ్వర శర్మ, గిరిరాజు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలలో శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన సీతారామపురంలోని పడమటి వీధి నందు ఉన్న శివాలయం నుండి భక్తులు భారీ బైకు ర్యాలీ ద్వారా సిద్దేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు. 11వ తేదీ శనివారం కలస అర్చనలు, క్షీర ధాన్యాది వాసములు, ఆలయ ప్రదక్షిణ ఉత్సవము హోమములు నిర్వహిస్తారన్నారు. 12వ తేదీ ఆదివారం జపదులు కళ్యాణ హోమములు అర్చనలు యంత్ర ప్రతిష్ట అగస్తేశ్వర శివలింగము నంది సింహ వాహనముల ప్రతిష్ట కుంభాభిషేకము పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము (ఉదయం 8.36 నిమిషములకు) నిర్వహిస్తారని భక్తుల రాకపోకలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటుందని నిర్వాహకుడు శ్రీరామ్ మహేష్ తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రతిష్టాపన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజన వసతి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## మన బడి జ్ఞాన బాటపై...

# విద్యార్థుల చేత మానవహారం

**సీతారామపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మనబడి జ్ఞనబాట అనేది పాఠశాల విద్యార్థుల్లో విలువల ఆధారిత విద్యను పెంపొందించడానికి మరియు ప్రభుత్వ పాఠశాలల






బలోపేతానికి ఉద్దేశించిన కార్యక్రమ మని ఎంఈవో షేక్. మస్తాన్ వలి తెలిపారు. శుక్రవారం సీతారామపురం మండల కేంద్రంలోని స్పెషల్ పాఠ శాల, ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడం, వ్యక్తిత్వ వికాసం అలవర్చుకోవడం, ప్రభుత్వ బడుల బలోపేతం చేయడం వంటిది మనబడి జ్ఞానబాట కార్యక్రమం ముఖ్య ఉద్యే శాలుగా చెప్పవచ్చున్నారు. క్రమశిక్షణ, సంస్కారం,సాంస్కృతిక పోటీలు, నాయకత్వ బాధ్యతలు ప్రధాన కార్యకలాపాలుగా ఉంటాయన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించడం వంటివి ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 ప్రవీణ ఉపాధ్యాయులు రామకృష్ణంరాజు, కలివేల రవిచంద్ర, గోసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 న దేశవాళీ ఆవు, గేదె జాతుల

# పశువుల వేలంపాట

**సీతారామపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** జిల్లా లోని కొండాపురం మండలంలోని చింతల దీవి వద్ద ఉన్న జాతీయ కామదేను సంతాన ఉత్పత్తి కేంద్రం ఫాం లో నెల 22 వ తేదీ ఉదయం 10 గంటలకు దేశవాళీ వివిధ ఆవు గేదే జాతుల మగ దూడలు, ఆడ దూడలు, పడ్డలు , పెద్ద పశువులు ను వేలం పాట వేయడం జరుగుతుందనికావున ఆసక్తి గల రైతులు ఈ నెల 22 న జరగబోయే వేలం పాట లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారిని వి. అనూష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే రైతులు పూర్తి వివరాలకు వారి పరిధిలోని పశు సిబ్బందిని సంప్రదించాలన్నారు.



## మండలంలో జనగణన-2027

# శిక్షణ ప్రారంభం

**నిడదవోలు ఏప్రిల్ 10సూర్య న్యూస్:** మండలంలో జనగణన--2027కు సంబంధించిన శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. సమ్మిశ్రగూడెం వద్ద ఉన్న మండల



పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఛార్జ్ అధికారి ఏ.బి. నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. జనగణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఫీల్డ్ ట్రైనర్లుగా కె.ఎన్.వి. సూర్యం, ఎ. రామకృష్ణ శిక్షణ ఇస్తున్నారు. మండల సిబ్బందిని నాలుగు బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ నిర్వహిస్తున్నారు. మొదటి బ్యాచ్ ఏప్రిల్ 9 నుంచి 11 వరకు, రెండవ బ్యాచ్ 15 నుంచి 17 వరకు, మూడవ బ్యాచ్ 20 నుంచి 22 వరకు, నాల్గవ బ్యాచ్ 23 నుంచి 25 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా తహసీల్దార్ బి. నాగరాజు నాయక్ మాట్లాడుతూ, ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఏప్రిల్ 16 నుంచి 30 వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. ప్రారంభ కార్యక్రమంలో అదనపు ఛార్జ్ అధికారులు, ఎంపీడీవో వి.ఎస్.వి.రాజు జగన్నాథరావు, అసిస్టెంట్ ఛార్జ్ అధికారులు, డిప్యూటీ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా జనగణన ప్రక్రియను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గేటు పడితే వడదెబ్బ తప్పదా..ప్రజల ఆవేదన..!

**హనుమాన్ సర్కిల్ రైల్వే గేటు వద్ద గంటల తరబడి ఎండలోనే నిరీక్షణ**

**ఓవర్ బ్రిడ్జ్ లేదా అండర్‌పాస్ కోసం ప్రజల డిమాండ్...వేసవి తీవ్రతలో గేటు సమస్య మరింత ప్రమాదకరం**

**గుంతకల్లు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పట్టణంలోని హనుమాన్ సర్కిల్ వద్ద ఉన్న రైల్వే గేటు ప్రజలకు నిత్య సమస్యగా మారింది. ప్రతిరోజూ పలుమార్లు గేటు మూసివేయడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో మండుతున్న ఎండలో గేటు వద్ద నిలిచిపోవాల్సి రావడంతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం తీవ్రంగా ఉంది. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గేటు వద్ద పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. గేటు మూసిన వెంటనే రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ఈ కారణంగా అత్యవసర పనులతో వెళ్తున్న వారు కూడా ఆలస్యానికి గురవుతున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్లలతో ప్రయాణించే మహిళలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో నిలబడలేక చెమటలు కారుస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో వృద్ధులు,



చిన్నపిల్లలు తల తిరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. స్థానికుల ప్రకారం, గేటు వద్ద కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది. నీడ కోసం ఎలాంటి షెడ్లు లేకపోవడం, తాగునీటి సదుపాయం లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. రోడ్డుపై నిలిచిపోయిన ఆటోలు, బైకులు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు ఎండలోనే ఉండాల్సి వస్తోంది. ఈ పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్ మేరకు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓవర్ బ్రిడ్జ్ లేదా అండర్‌పాస్ నిర్మించాలని కోరుతున్నారు. అది సాధ్యం కాకపోతే కనీసం గేటు వద్ద తాత్కాలికంగా షెడ్లు ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. వేసవి కాలం మరింత వేడిగా మారుతున్న నేపథ్యంలో, ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే వడదెబ్బ ఘటనలు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు పై 24 గంటలలో చెల్లింపులు

**తాళ్లపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** :నియోజకవర్గంలో రైతులకు ధాన్యం కొనుగోళ్లపై వేగవంతమైన చెల్లింపులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ముప్పిడి తెలిపారు. ప్రస్తుతం



ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా, ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని, ఇది కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అన్నారు. ఇది వరకు రైతులు తమ పంట అమ్మకాలకు వచ్చిన డబ్బుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వచ్చేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ఒక పంట డబ్బులు రెండో పంట సమయానికి మాత్రమే అందేవని విమర్శించారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిందని, రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యం అమ్మలేని పక్షంలో సంబంధిత అధికారులకు లేదా పార్టీ నాయకులకు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు.

## 108 కు దారేది - ట్రాఫిక్ వలయంలో చౌడేపల్లి

**చౌడేపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ఎవరికి ఎటువంటి ఆపదైనా, ఏదైనా ఆరోగ్యం బాగలేక పోయినా, ప్రమాదమైనా, ఎండైనా, వానైనా మనం ఎప్పుడు పిలిస్తే అప్పుడు




పలికే ఆపద్బాంధవుడులా ఆదుకునే 108 కే దారి ఇవ్వలేని స్థితిలో చౌడేపల్లి బస్టాండ్ ఉంది అనడంలో అతిశయోక్తి లేదు.బస్టాండ్ ప్రాంతంలో ఎక్కడ పడితే అక్కడ ద్విచక్ర వాహనాలు నిలపడం,ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపడం, పాదాచారులకు అడ్డంగా వాహనాలు నడి రోడ్డుపైన పెట్టడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇదే సమయంలో ఏదో అత్యవసరం పై 108 బస్టాండ్ లోకి వచ్చేసరికి 108 కు దారి ఇవ్వకుండా అడ్డుపడ్డ వాహనాలు. బస్టాండ్ ప్రాంతంలో ఒక పక్క బోయకొండ బస్సును అడ్డంగా పెడుతున్నారు.వాళ్ళకు ఇప్పటికే ఎన్నోసార్లు స్థానిక ఆర్టిసి బస్టాండ్ కు వెళ్ళాలని చెప్పినా వాళ్ళు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఇంకోపక్క డ్రైనేజీ కాలవల పైన దుకాణాలు, తోపుడు బండ్లు పెట్టడం వలన వాహనాలు రోడ్డు పైనే ఆపేస్తున్నారు.దీంతో ఎక్కడ పడితే అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుంది. కాబట్టి సంబందించిన అధికారులు ఈ ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వేలివెన్నులో 'ప్రజాదర్బార్' నిర్వహణ

**నిడదవోలు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను



ఆప్యాయంగా స్వీకరించారు. గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయన ఆత్మీయంగా పలకరించి, వారి వినతులను స్వయంగా పరిశీలించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే ప్రజానాట్యమండలి...
## 11వ జిల్లా మహాసభలు ప్రారంభం

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,**

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంపీ. బసవరాజు, నాగరాజు**

**పెద్ద ఎత్తున తరలి రండి ప్రజానాట్యమండలిని ఆదరించండి**

**ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పికాశన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు శివశంకర్, రమేష్ పిలుపు**

**పత్తికొండ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** నేడు ప్రజానాట్యమండలి 11 వ జిల్లా మహాసభలు పత్తికొండ పట్టణంలో ప్రారంభమవుతున్నట్లు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పికాశన్న,







పత్తికొండ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, శివశంకర్ లు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నేటి నుండి రెండు రోజుల పాటు ప్రజానాట్యమండలి 11వ జిల్లా మహాసభలు పత్తికొండ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ 11వ ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంపీ. బసవరాజు, నాగరాజు, జిల్లా గైడర్ ఆనంద్ బాబు, జిల్లా నాయకులు చిట్టెమ్మ, లోకేష్, రాంబాబు, సుంకన్న, బజారి తదితరులు హాజరవుతారు అన్నారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల మండపం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నాలుగు స్తంభాల మండపం వద్ద ఏర్పాటుచేసిన స్టేజిలో వివిధ కళా రంగాలైన చెక్కభజన, రంగస్థలం నాటకాలు, కోలన్న, వివిధ ప్రజా చైతన్య నాటికలు, ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి మత్తు, సైబర్ నేరగాళ్ల మోసాలపై కళారూపాల ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ పట్టణంలోని అన్ని వర్గాల వారు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కళ కోసం కాదు సమాజం కోసమని నిరూపించడానికి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈ గొప్ప కార్యానికి సంకల్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం కళాకారులను ఆదుకోవడానికి అర్హులైన వారందరికీ పెన్షన్, పక్కా నివాస స్థలాలు, పక్కా గృహాలు నిర్మాణం, అరులైన వారికి గుర్తింపు కార్డులు తదితర అంశాలపై ఈ 2 రోజులపాటు చర్చించడం జరుగుతుందన్నారు. కావున కళలను ఆదరించే ప్రతి ఒక్కరూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి విజయవంతం చేయాలన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న
# ఎమ్మెల్యే యార్లగడ్డ దంపతులు

**కృష్ణా/బాపులపాడు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్‌లో శుక్రవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆయన సతీమణి జ్ఞానేశ్వరి తో కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక గణపతి దేవాలయ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వరసిద్ధి గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ట 12 న జరగనున్న సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. అనంతరం నూజివీడు రోడ్డులోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులకు





అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఆలయంలో గురువారం నుండి ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల రెండో రోజైన శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చతుస్థానార్చనలు, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి శ్రీ సూక్త హోమం నిర్వహించగా, మహిళల ఆధ్వర్యంలో సామూహిక సహస్ర కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, గూడవల్లి నరసయ్య దయాల రాజేశ్వరరావు,అట్లూరి శ్రీనివాస రావు, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు,ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు,కొమ్మారెడ్డి రాజేష్ ,చలసాని శ్రీనివాసరావు,వడ్డిల్లి లక్ష్మీ, చింతల వెంకట శివఅప్పారావు, మొవ్వ వేణుగోపాల్, యలమంచిలి శ్రీరామ చంద్రమూర్తి, నందిగం స్వామి, షేక్ సాంబశివరావు, తవ్వా పూర్ణచంద్రరావు, దుట్టా శివన్నారాయణ, లింగం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబికా దేవికి కలిశాభిషేకం

**ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**వేముల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలంలోని మబ్బు చింతలపల్లిలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబికా దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాస్తమాన గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి 108 బిందెలతో కలిశాభిషేకం, పంచామృత అభిషేకం, కైంకర్యాలు, కుంకుమార్చన వంటి విశేష పూజలు వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో సాగాయి. శుక్రవారం సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి మహా నైవేద్యం, కర్పూరహారతులు సమర్పించి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. సాయంకాల సమయంలో 108 దీపాలతో దీపాలంకరణ, పల్లకి సేవ విశేషంగా నిర్వహించామని వెల్లడించారు.కార్యక్రమం అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషణ పక్వాడలో భాగంగా
## తల్లి మరియు శిశు పోషణ

**చింతలపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో అంగన్వాడి సబ్ సెంటర్లో ఏప్రిల్ 9వ తేదీ



నుండి 23వ తేదీ వరకు జరగబోయే పోషణ పక్వాడ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి టి సత్యవతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తీసుకో వలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, కరివేపాకు, మునగాకు, లాంటి పోషణ ఆహారాలు అలాగే క్యారెట్టు, బీట్రూట్, వల్ల కలిగే ఉపయోగాలు కల్పించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం గురించి చెబుతూ బేకరీ ఫుడ్, ప్యాకెట్స్ లో ఉండే జింక్ ఫుడ్ లాంటివి వాడకూడదని, చిన్నపిల్లలు సెల్ ఫోన్ కి అలవాటు పడకూడదని వివరించారు. పీహెచ్సీ ఎం ఎల్ వి భరత్ మాట్లాడుతూ పీచు పదార్థం ఉన్న ఆహారం తీసుకోవడం వలన రక్తపోటు, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు గురించి వివరించడమైనది. గర్భిణీ స్త్రీలకు హెచ్.బి ఎక్కువగా ఉంటే సురక్షితమైన జననాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ టి మరియమ్మ, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గొందిపల్లిలో పోషణ పక్వాడా కార్యక్రమం

**గర్భిణీలు, బాలింతలకు పోషణపై అవగాహన**

**వేముల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గొందిపల్లి-2 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో




గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల తల్లులను సమావేశపరిచి పోషకాహారం,పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ హసీనా మాట్లాడుతూ గర్భస్థ దశ నుండి పిల్లల మెదడు అభివృద్ధి ప్రారంభమై రెండు సంవత్సరాల లోపు సుమారు 80 శాతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ దశ ఎంతో కీలకమైందని, తల్లులు పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలకు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి పోషకాహారం ఇవ్వాలని, జంక్ ఫుడ్ ఇవ్వకూడదని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా, వారు సురక్షితమైన మరియు స్వేచ్ఛ వాతావరణంలో పెరగేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## కరిమద్దెలలో ముగిసిన
## తితిదే ధార్మిక కార్యక్రమాలు

**గడివేముల ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** సర్వభూతములపై దయకలిగి ఉండడమే నిజమైన తపస్సని భూతదయ పరమాత్ముష్టమైన మార్గమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ





ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గడివేముల మండలం,కరిమద్దెల గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులు కె. సిద్ధారెడ్డి శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతంపై చేసిన ప్రవచనాలు, తెలుగు నాగరాజుబృందం చేసిన భజనలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె.శివారెడ్డి, కె. నారాయణ, ఎస్.శేఖర్ రెడ్డి, గుండం వెంకట రెడ్డి, జి. జయమ్మ, పూజారి కరణం జ్యోతి, పి. రామలక్ష్మమ్మ, అరుణ లక్ష్మి,ఎ. ఎల్లమ్మ, కుమ్మరి వెంకట సుబ్బమ్మ, లక్ష్మిదేవి,సుబ్బలక్ష్మన్న, హరిత, శోభ, చెన్నమ్మపాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ నందు వివిధ కార్యక్రమాలకు భూమి పూజ చేసిన తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి.ఆయన ఉదయం పదకొండు గంటలకు ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను రాహుకాల అభిషేకం తర్వాత దర్శించుకున్నారు. అనంతరం బోయకొండ ఆర్.ఆర్ కాలనీ నందు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.సదరు వాటర్ ప్లాంట్ విలువ 4.90 లక్షలు తో 15 వ ఆర్థిక సంఘ నిధులతో ఏర్పాటు చేశారు.అక్కడి నుండి మేకల వారి పల్లి నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గది నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు.సదరు అదనపు భవనం విలువ సుమారు పది లక్షలు ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోయకొండ సుబ్బు,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు





పొన్నా సోమశేఖర్, రాధాకృష్ణ,యనమసామన పల్లి నాగరాజ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, మంఖల విద్యశాఖ అధికారి కేశవ రెడ్డి, ఉపాధ్యాయబృందం, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



## గర్భవతులకు పౌష్టికాహార కిట్లు పంపిణి

**మహానంది ఏప్రిల్10 సూర్య న్యూస్ :** గర్భిణీస్త్రీలకు పౌష్ఠికాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ హెచ్ ఈఓ హుసేన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది



మండల పరిధిలోని అబ్బీపురం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పౌష్ఠికాహారం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వవచ్చునని తెలిపారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు పౌష్టికాహార కిట్లు పంపిణి

**చింతలపూడిలో ప్రజా దర్బార్**

**జనహితమే మనహితం -- సమస్య మీది పరిష్కారం మాది**

**చింతలపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు విని తక్షణ పరిష్కారాలకు



ఎమ్మెల్యే హామీ శుక్రవారం చింతల పూడి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసు కున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా విని, వాటికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. జనహితమే మనహితం అన్న నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తాం అని తెలిపారు. అలాగే ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా నిరంతరం ప్రజా సేవలో ఉంటూ కృషి చేస్తామని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. గర్భిణీస్త్రీలకు పౌష్ఠికాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ హెచ్ ఈఓ హుసేన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని అబ్బీపురం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పౌష్ఠికాహారం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వవచ్చునని తెలిపారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి విజ్ఞప్తి**

**కడప ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** విజయవాడలోని వాతావరణ కేంద్రం ఆంధ్రప్రదేశ్ లో ఏప్రిల్ 19 నుండి 31 వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అత్యవసర




హెచ్చరిక జారీ చేసినందున రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు తగు జాగ్రత్త వహించవలసినదిగా ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు సత్వరమే లభించవు కాబట్టి తగిన జాగ్రత్తలు వహించాలని రంగారెడ్డి తెలిపారు. అత్యవసర పనులు ఉన్నప్పటికీనాలుగు తర్వాతనే పొలాల దగ్గరికైనా,గొర్రెలు,మేకలు, ఆవులు మొదలైన పెంపుడు జంతువులను మేపుట కొరకైనా ముఖ్యమైన పనులు ఉన్నప్పటికీ కూడా సాయంత్రం నాలుగుగంటలతర్వాతనే బయటకు వెళ్లాలని సూచించారు. ఆరోగ్యం బాగా లేని వారు, వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు, గుండె జబ్బులు ఉన్నవారు తీవ్రమైన ఎండవల్ల అనారోగ్యానికి గురవుతారు కాబట్టి అటువంటివారు ఉదయము,సాయంత్రం మాత్రమే బయటకు రావాలని సూచించారు.రైతుల యోగక్షేమాలు కోరుకునే రైతుసంఘం సభ్యుడుగా తాను వారికి తెలియజేస్తున్నానని అందరూ తప్పకపై నియమాలు పాటించాలని మరొకమారు రంగారెడ్డి వారికి తెలిపారు.

### ఆలూరు నియోజకవర్గం ప్రజల సమస్యల

## పరిష్కారం కోసమే ప్రజా వేదిక

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని రాయ మండలాల ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించటం కోసమే ప్రజావేదిక



కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... ప్రజా వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన నెలకొన్నదని, ఈ అనూహ్యస్పందన ద్వారా ప్రజా వేదిక కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు పార్టీ కార్యకర్తలు తమ వ్యక్తిగత మరియు గ్రామంలోని పలు సమస్యలను వినతి రూపంలో తమకు అందించారని వాటిని పరిష్కరించే దిశగా తాము అడుగులు వేస్తున్నామని అన్నారు. ప్రజల సమస్య తమ సమస్య అంటూ ప్రతి ఫిర్యాదును కూడా కూలంకుషంగా పరిశీలన జరిపి వాటిని కచ్చితంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు తెదేపా నాయకులు, వైకుంఠం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### అరికెర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనకి గావించిన

## ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని అరికెర గ్రామంలో ఉన్న గురుకుల



పాఠశాలను శుక్రవారం టిడిపి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని పరిశుభ్రత మరియు విద్యార్థుల వసతులను పరిశీలించి పరిశుభ్రత విషయంలో సిబ్బందికి తగు జాగ్రత్తలను తెలిపారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేస్తున్నారా లేదా తెలుసుకొని వంటశాలను స్వయంగా తనిఖీ చేశారు. ఆపై విద్యార్థులతో



కలిసి భోజనం చేశారు. అలాగే విద్యార్థులను స్థానికంగా ఉన్న సమస్యలను మరియు వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మద్యం వసతులు సక్రమంగా అందించాలని నాణ్యత విషయంలో ఎక్కడా కూడా రాజీ పడరాదని విద్యార్థులు కూడా బాగా చదివి అత్యుత్తమ



ఫలితాలను తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల సభ్యులు, వైకుంఠ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆంధ్ర టు నవ్యాంధ్ర గ్రంథావిష్కరణ కార్యక్రమం

**పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య**

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్య రచించిన ఆంధ్ర టు నవ్యాంధ్ర గ్రంథావిష్కరణ కార్యక్రమం శనివారం



ఉదయం 10:30 గంటలకు గవర్నర్ పేట రాఘవయ్య పార్కు వద్ద ఉన్న బాలోత్సవ భవన్లో జరగనుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్ తొండెపు దశరథ జనార్ధన రావు, మహా న్యూస్ చైర్మన్ ఎం. వంశీకృష్ణ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ చైర్మన్ ఆచార్య ఎస్. విజయభాస్కరరావు, నందిగామ లోని అపోలో కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, డిడి సప్తగిరి ప్రోగ్రాం హెడ్ ఏ.వి.కృష్ణమోహన్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి . వి.పూర్ణచంద్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం గౌరవాధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు, సీనియర్ పాత్రికేయులు సిహెచ్ వివి. సత్యనారాయణ, ప్రముఖ కవి కొమ్మవరపు విల్సన్ రావు, సీనియర్ పాత్రికేయులు గంటా విజయ్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారు.

### జడ్పీ గదులను పరిశీలించిన

## జడ్పీ సిఈవో రామచంద్రారెడ్డి

**వేంపల్లె ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జెడ్పీ గదులను శుక్రవారం జెడ్పీ సిఈవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈవో సుబ్రమణ్యం లు




పరిశీలించారు. అక్కడ దుకాణాదారులతో వారు మాట్లాడారు. పట్టణంలో రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాపారాలు సరిగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దుకాణదారులు తెలిపారు. దీంతో జెడ్పీ గదుల అద్దెను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని దుకాణదారులు సిఈవోకు విన్నవించారు. ఈ అంశంపై మూడు రోజుల్లోగా మీతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అంతకు మునుపు జడ్పీ సిఈవో, డిప్యూటీ సిఈవో లు గండిక్షేత్రంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళాయమ్మ , పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు.

## కొవ్వూరులో ఎమ్మెల్యే ముప్పిడి గ్రీవెన్స్

**కొవ్వూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ ఎమ్మెల్యేకు 25 అర్జీలను అందజేశారు. పింఛన్లు, డ్రైనేజీ సమస్యలు, గృహ నిర్మాణాలు, కొత్త రేషన్ కార్డులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. అనంతరం ఈ అర్జీలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, టీవీ రామారావు,దాయాన రామకృష్ణ,బేతిన నారాయణ, సూరపని చిన్ని, కళాధర్ చక్రవర్తి, దేగల సునీత, సుంకర సత్తిబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజల సంతోషం కోసం...

## సేవా చేయడమే తమ పరమార్థం

**- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ బి జి గోవిందు గౌడ్**

**హనుమాన్ శోభాయాత్రలో 4వేల మందికి అన్నదానం**

**హోళగుంద ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ప్రజల సంతోషం కోసం సేవ చేయటమే తమ పరమార్ధంగా ప్రజలకు సేవ చేస్తూ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబిజీ గోవింద్ గౌడ్



ప్రత్యేక స్థానాన్ని పొందుతున్నారని హోలగుంద గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు యువకులు, గ్రామస్తులు ఈబిజి గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్, భువనేశ్ గౌడ్ లను శాలువా పూలమాలతో వారు ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ... మొన్న జరిగిన హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఈబీజీ గోవిందు గౌడ్ అండ్ సన్స్ శోభాయాత్రకు వచ్చిన సుమారు 4వేల మందికి రెండు పూటలా భోజనం కోసం అన్నదానంను ఏర్పాటు చేయటం ఎంతో హర్షించదగ్గ విషయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను చేసి తమ వంతుగా ప్రత్యేక స్థానాన్ని చూరగొంటున్నారని ఈబీజీ గోవింద్ గౌడ్ అండ్ సన్స్ వారి సేవా స్ఫూర్తిని కొనియాడారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుతూ, దేవుడు వారి కుటుంబాన్ని ఎల్లప్పుడూ సుఖశాంతులతో కాపాడాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఎవరైనా కష్టాలలో ఉంటే వారిని ఆదుకోవడంలో తమ వంతుగా ముందుంటారని వారి సేవా కార్యక్రమాలను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, హనుమాన్ శోభాయాత్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గెట్

## 2026 విజయోత్సవ సమావేశం

**వేంపల్లె ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షల విభాగపు సమన్వయకర్త డా. డి. కోనప్ప ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ లో గేట్ 2026 విజయోత్సవ



సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ కుమార స్వామిగుప్త మాట్లాడుతూ, గేట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలో 5వ ర్యాంక్, 8వ ర్యాంకు, 22 వ ర్యాంక్, 53 వ ర్యాంక్, 84 వ ర్యాంక్ తో పాటు 36 మంది విద్యార్థులు 1000 లోపు జాతీయ ర్యాంకులు సాధించారాని, మొత్తంగా 155 మంది విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతాయని, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పరిపాలనాధికారి డా. రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఉన్నత విద్య కోసం సరైన సంస్థలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఉన్నత కెరీర్ సాధనలో సంస్థ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని తెలిపారు. కోనప్ప మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం గెట్ 2026 లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కలిసి డైరెక్టర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే డైరెక్టర్ చేతులమీదుగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ జి రమేష్, కంప్యూటర్ సైన్స్ విభాగపు అధిపతి డాక్టర్ రత్నకుమారి , సివిల్ డిపార్ట్మెంట్ అధిపతి ధనుంజయ, సహాయ ఆచార్యులు వీరేష్ షాజాద్, డా. వెంకటేష్, భాస్కరయ్య, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ తిరుపతిరెడ్డి మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబంగా ప్రజాదర్బారు:ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రజాదర్బారు ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార కోసం ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షత వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఓపిగ్గా విని, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలలో ఇళ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి అవకాశాలు, పెన్షన్లు, దివ్యాంగుల సర్టిఫికెట్లు, మున్సిపల్ సేవలు, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ( పీజీఆర్ ఎస్)ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరిస్తున్నామని తెలిపారు. అధికారులు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు,హౌసింగ్ డీఈఈ శివాజీ, సొసైటీ చైర్మన్ దూలిపాళ్ల లక్ష్మణరావు, టీడీపీ టౌన్ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ ,మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 11 ఏప్రిల్, 2026

# జగ్గంపేటలో మహిళపై దారుణ దాడి

### తండ్రి-కొడుకు బ్లేడుతో విచక్షణ రహితంగా దాడి

### అడ్డుకోవడానికి వచ్చిన అన్నపై కూడా దాడి

**జగ్గంపేట ఏప్రిల్ 10సూర్య న్యూస్:** జగ్గంపేటలో మహిళపై తండ్రి–కొడుకు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. జగ్గంపేట నెహ్రూ కాలనీలో నివాసం ఉంటున్న లారీ డ్రైవర్






కుటుంబంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానిక సమాచారం ప్రకారం, వారి ఇంటి ఏసీ నుండి వచ్చే నీరు పక్కింట్లో పడుతుందనే కారణంతో లారీ డ్రైవర్ భార్య లక్ష్మీ శెట్టి కుమారిని పక్కింటి వారు తరచూ దూషిస్తూ వచ్చారు. ఇంట్లో మగవాళ్లు లేని సమయంలో పైపును మార్చి సమస్యను పరిష్కరిస్తానని బాధితురాలు చెప్పినా, వివాదం ఆగలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు పక్కింట్లో నివసిస్తున్న తండ్రి, కొడుకు కలిసి ఆమెపై దాడికి దిగారు. ఆమెను అడ్డుకోవడానికి వచ్చిన అన్నపై కూడా బ్లేడుతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో కుమారికి చేతులపై, ఆమె అన్నకు ముఖం, చేతులు, భుజంపై తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలంలో ఉన్న స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### మాజీ సర్పంచ్ బోయపాటి వెంకటరత్నంకు

# ఘన సన్మానం

**ఉదయగిరి ఏప్రిల్ 10సూర్య న్యూస్:** దుత్తలూరు మండలం తెడ్డుపాడు గ్రామంలో సర్పంచ్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన బోయపాటి వెంకటరత్నంను గ్రామ సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. గ్రామ సచివాలయం ఆవరణలో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ, సర్పంచ్‌గా ఉన్న కాలంలో వెంకటరత్నం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని తెలిపారు. గ్రామంలోని రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పుష్పగుచ్ఛం, శాలువాతో వెంకటరత్నంను సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఇకపై కూడా గ్రామ అభ్యున్నతికి తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జీఎం శేఖర్ జన్మదిన వేడుకలు

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జీఎం శేఖర్ జన్మదినాన్ని గోరంట్ల మండల బీజేపీ నాయకులు ఘనంగా



నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జీఎం శేఖర్‌తో కలిసి నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం ఆయనకు జ్ఞాపికను అందించి సత్కరించారు. పార్టీ నాయకులు జీఎం శేఖర్ మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలనుకొనియాడుతూశుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ అమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజనమ్మ, సొసైటీ డైరెక్టర్ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శులు భజంత్రీ శంకర, కాటేపల్లి అశ్వర్థ,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్,కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నాగరాజు యాదవ్, వడల చంద్రారెడ్డి,జేకే జగన్ మోహన్, కాటేపల్లి నరేష్,లక్ష్మీనరసు, గుంటిపల్లి చంద్ర, కొత్తిమీర వెంకటేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, షబ్బీర్, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### గంధంపల్లి రామాలయాన్ని పరిశీలించిన

# ఎండోమెంట్ అధికారులు

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి కోదండ రామాలయాన్ని 43 రిజిస్ట్రేషన్ చేయడానికి





ఎండోమెంట్ అధికారులు పలు అంశాలను పరిశీలించారు. సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆలయ రిజిస్ట్రేషన్ కోసం అధికారులను అభ్యర్థించగా ఆలయ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొరకు మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో సత్యనారాయణ, ఎండోమెంట్ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించి 43 రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఆస్తి వివరాలు,యాజమాన్య హక్కులు,ఇతర సంబంధిత పత్రాలను,ఆలయ కమిటీ ఏర్పాటు వివరాలను పరిశీలించారు. ఆలయ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్ర రావ,వార్డు సభ్యులు చల్ల సురేష్, గ్రామ పెద్దలు కండిపినేని సుధాకర్,అవిన్నేని వెంకటేశ్వరరావు,దేవినేని వెంకటరామరాజు,పెండ్యాల శ్రీనివాసరావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,వడ్డే ఉదయ్ కుమార్, నిమ్మల మల్లికార్జున్,పెనుగొండ నరేష్, ఆలయ అర్చకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో జగన్ ఓ జోకర్

## టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** రాష్ట్ర రాజకీయాలలో వైసిపి అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ఓ జోకర్ అయ్యాడని టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం ఎద్దేవా చేశారు. తెలుగువాడై ఉండి రాష్ట్ర రాజధాని పేరు మావిగాన్ అంటూ మాట్లాడి వైసిపి శ్రేణులతో కూడా జగన్ ఛీ అని పించుకుంటున్నాడని అన్నారు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాదిగాని గురునాథం మాట్లాడుతూ..... జగన్ నోటి వెంట వచ్చిన మావిగాన్ ఒక 'మాయాగన్' అని అన్నారు. రాష్ట్రానికి మూడు రాజధానులు అంటూ జగన్ చేసిన చట్టం హైకోర్టులో వీగిపోయిందని, పార్లమెంట్‌లో కూడా ఆయనకు గతంలోమొట్టికాయలు పడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 151 సీట్లు ప్రజలు ఇచ్చినా వైసిపి ప్రభుత్వ పాలనలో ఒక సరైన బిల్లు కూడా పెట్టలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు అమరావతి రాజధానిగా ఉండటాన్ని రామోజీరావు నామకరణం చేశారని, అది ప్రస్తుతం చట్ట బద్దతతో గెజెట్‌లో కూడా నమోదైందని, దాన్ని మార్చడం జగన్ వల్ల కాదని స్పష్టం చేశారు . చంద్రబాబుపై అసూయతో రాజధానిని అతాకతలం చేసేందుకు జగన్ తన 'సైతాను సైన్యాన్ని' వాడుకుంటున్నారన్నారు. ప్రజలచేత నియంత అనిపించుకుంటున్నారన్నారు. ఉత్తర కొరియా నియంత కిమ్ తరహాలో జగన్ వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఆయనకు ఇక స్థానం లేదని గురునాథం పేర్కొన్నారు . అమరావతి రాజధాని మహిళలపై వైసిపి ప్రభుత్వ పాలనలో 2000 కేసులు బనాయించి, వారి ఇళ్లపై డ్రోన్లు పంపించి



వేధించిన దుర్మార్గుడు జగన్ అని, ఇప్పుడు మహిళల సంక్షేమం, గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయంగా జగన్ పతనం మొదలైందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోకపోతే జనం తరిమి తరిమి కొట్టడం ఖాయమని హెచ్చరించారు .రాబోయే రోజుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చేసిన తప్పులకు జగన్ మోహన్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా గొంతు నొక్కేందుకు జగన్ తీవ్ర ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు . ఏబిఎన్ వంటి దమ్మున్న ఛానళ్లను టార్గెట్ చేస్తూ, కులాలను ఆపాదించి వేధించారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఏబీఎన్ – ఆంధ్ర జ్యోతి పై అక్కసుతో దాడులకు.పాల్పడుతున్నారన్నారు. మీడియాపైన, ప్రజలపై గతంలో చేసిన దాడుల వల్లే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారని, ఇకముందు కూడా ఇదే ధోరణి కొనసాగిస్తే 2029 నాటికి జగన్ రెడ్డి 'జీరో రెడ్డి' కావడం ఖాయం అని హెచ్చరించారు . టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి మాట్లాడుతూ.వైసిపి పార్టీ రాష్ట్రానికి పట్టిన ఛీడగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతుంటే రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇదే పరిస్థితి వైసిపి కొనసాగిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగు కావడం తథ్యం అన్నారు. టిడిపి జిల్లా నాయకులు డాక్టర్ విశ్వనాథం మాట్లాడుతూ.ఏబీఎన్ వంటి మీడియా సంస్థల జోలికి వచ్చి జగన్ తన ఉనికిని కోల్పోయే పరిస్థితులనుతెచ్చుకున్నాడని అన్నారు. ఎంతో నిబద్ధత గల జర్నలిస్టు ఏబీఎన్ రాధాకృష్ణ అని, ఆయనను జగన్ ఇబ్బంది పెట్టాలనుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. టిడిపి నాయకులు కె. జీవన్ మాట్లాడుతూ.రాజధాని అమరావతి విషయంలో వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా రాజధాని అమరావతి విషయంలో ఇప్పటికైనా వైసిపి నాయకులు తమ వైఖరి మార్చుకుని అమరావతికి జై కొడితే ప్రజలు హర్షిస్తారని, లేకుంటే రాష్ట్రం నుంచి తరిమి కొడతారన్నారు.

## మల్లాపల్లి లో పోషణ పఖ్వాడా కార్యక్రమం

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలో 8వ పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని సీడీపీవో శాంతిలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రాధ ఆధ్వర్యంలో శు



క్రవారం మల్లాపల్లి గ్రామంలో నిర్వహించారు. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు 15రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భాగంగా పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవితంలోని తొలి ఆరు సంవత్సరాలు పిల్లల మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమని వివరించారు. గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం మొదటి 1000 రోజుల సంరక్షణ ప్రాధాన్యత పిల్లలకు చక్కెర ఉప్పు కలిపిన ఆహారం ఇవ్వకూడదనే అంశాలు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండిస్క్రీన్సమయాన్నితగ్గించుకోవాలని కోరారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నారాయణస్వామి మాట్లాడుతూ ఆరోగ్యమే అసలు సంపద అని ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వెంకటరమణ శోభ లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోషణ వారోత్సవాలు వేడుక కార్యక్రమాలు

**చౌడేపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పోషణ వేడుక కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రం నందు జరుగుతున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం జంక్ ఫుడ్ అవగాహన





తెలియజేస్తూ వాటిని తినడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను గురించి తెలియజేస్తూ ఇంట్లో ఆరోగ్యవంతమైన ఫుడ్ అనగా తినుబండారాలు,రాగి పిండి వంటలు మొదలగు వాటిని మిట్టూరు అంగన్వాడి కేంద్రంలో తయారు చేసి చూపించడం జరిగింది. అవగాహన సదస్సు కోసం కొన్ని రకాల పిండి వంటలను మరియు తినుబండారాలు తయారు చేసి వాటి గురించి గర్భవతులు బాలింతలు ఆరు సంవత్సరంలోపు పిల్లల తల్లులు హాజరు కావడం జరిగింది. వీటిపై తగు ఆరోగ్య సమస్యలు గూర్చి వాటికి తగు నివారణ చర్యలు గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ సులోచన,రాధ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

### మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి

# 7 రోజులు జైలు శిక్ష

**పాణ్యం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 8 వ తేదీ సుమారు







32 మంది ప్రయాణికులతో మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ కోచ్ బస్సు హైదరాబాదు నుండి తిరుపతికి బయలుదేరి మరుసటి రోజు గురువారం తెల్లవారు జామున సుమారు 5:30 గంటలకు మండలంలోని తమ్మరాజు పల్లె ఘాట్ రోడ్డు కొచ్చెరువు వద్ద ఉన్న టీ స్టాల్ లో మొదటి డ్రైవర్ నరసయ్య టీ తాగి నిందితుడైన రెండవ డ్రైవర్ గోపి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ టీ స్టాల్ నుండి సుమారు అర కిలోమీటర్ దూరం వెళ్ళగానే బస్సు నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన గల రైలింగ్ ను ఢీ కొట్టాడు వెంటనే బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళన చెందారు వెంటనే 112 కి ఫోన్ చేయగా పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హైవే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్ ను బ్రీతింగ్ ఎనాలిజర్ మిషన్ ద్వారా పరీక్షించగా డ్రైవర్ గోపి మద్య మత్తులో ఉన్నట్లు తేలిందని తెలిపారు. కడప పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినా పోలీసులు నిందితుడిని కోర్టు వద్ద హాజరు పరచగా కోర్టు నిందితుడికి 7 రోజులు జైలు శిక్ష విధించి ట్రావెల్స్ బస్సును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. హైవే పక్కన ఉన్న రైలింగ్ లేకపోయి ఉంటే 50 మీటర్ల లోయలో పడి పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని పోలీసులు తెలిపారు. ఎంతటి వారైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేట అభివృద్ధికి సరికొత్త బాట

## రూ7.15 కోట్ల డీఎంఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జగ్గయ్యపేట ఏప్రిల్10 సూర్య న్యూస్ :** పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) గ్రాంట్ నుండి విడుదలైన రూ7 కోట్ల 15 లక్షల నిధులతో పట్టణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు తీసుకువచ్చి, ఏపీని దేశంలోనే నంబర్ వన్ స్టేట్ గా



నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటమే మా లక్ష్యం అని తెలియజేశారు.,ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రాధాన్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు,మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,పీఏసీఎస్ అధ్యక్షులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ పట్టణ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ లో వార్డు స్థాయి...
# బాలల సంరక్షణ కమిటీ సమావేశం

**మిర్యాలగూడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పట్టణంలో 9 వ వార్డు ప్రకాష్ నగర్ లో వార్డు స్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి 8,9 వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.నూతనంగా గెలుపొందిన సందర్భంగా ఇరువార్డు





కౌన్సిలర్లను అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకాష్ నగర్ 9 వ వార్డులో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్లు, రెండో పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు పిల్లల మానసిక,శారీరక ఎదుగుదలకు దోహదపడే విధంగా ఆట,పాట,కథ సృజనాత్మక పద్ధతులు ఉపయోగించి బోధించడం జరుగుతుంది.అదేవిధంగా బాలలకు పౌష్టికాహారం అందించి వారి జీవనశైలి పై విద్యను బోధించాలి అన్నారు. మైనర్ బాలికలకు 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు పెళ్లి జరపడం చట్టపరమైన నేరం ఇలాంటి వివాహాలు జరిపే బాలికల తల్లిదండ్రులకు పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు బాలల సంరక్షణ కొరకు నిఘ పెంచి వాటిపై కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కల్పించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ అవుట శ్రీనివాస్,8వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి నాయక్,మహిళా సంఘం అధ్యక్షురాలు అవుట ధనలక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు,వెల్పర్స్, రెండో పట్టణ పోలీస్ సిబ్బంది,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ మాకు వద్దు మా చేరువే మాకు ముద్దు

**మైనింగ్ వద్దు ప్రజల మనుగడే ముద్దు అంటూ ఆవేదన వ్యక్తపరిచిన గ్రామ ప్రజలు**

**సైదాపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలం లో తుమ్మల తలుపూరు గ్రామంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ఉద్రిక్తతలకు దారి తీసింది. సి.వి.సి మైనింగ్







కంపెనీకి అనుమతుల కోసం అధికారులు ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో గ్రామస్తులు భారీగా నిరసన వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పొల్యూషన్, రెవెన్యూ శాఖల అధికారులు హాజరయ్యారు. అయితే మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులకు ఎదురు నిలిచారు. "చెరువులో మైనింగ్‌కు ఎలా అనుమతి ఇస్తారు?అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.తలుపూరు-- చెర్లోపల్లి గ్రామాల పరిధిలో సుమారు 10 మైనింగ్ లు ఉన్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడం వల్ల నీరు, గాలి కలుషితమై ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మైనింగ్ వల్ల పర్యావరణానికి, వన్యప్రాణులకు కూడా తీవ్ర నష్టం జరుగుతోందని ప్రజలు తెలిపారు.ఇంతకుముందే ఈ చెరువులో మైనింగ్ చేయకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, మళ్లీ అనుమతుల కోసం ప్రయత్నించడం పట్ల ప్రజలు తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికే అనేక రోగాలు, ప్రాణనష్టం జరిగింది మళ్లీ అదే పరిస్థితి రాకూడదుఅంటూ గ్రామస్తులు స్పష్టం చేశారు.స్థానిక టిడిపి రాజకీయ నాయకుల మద్దతుతో కంపెనీ మైనింగ్‌కు ప్రయత్నిస్తోందని చెబుతున్న ప్రజలు, ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. భారీగా తరలివచ్చిన రైతులు, గ్రామస్తులు ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# రేణిగుంట సర్పంచుల పదవీకాలం ముగింపు

**ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని రేణిగుంట టౌన్ ఒ మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు






మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 'సర్పంచుల అభినందన సభ'ను పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేణిగుంట మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన అత్తూరు కాలాపాటి ప్రసాద్, ఎలమన్యం భువనవతి, గాజుల మండ్యం గంగారి రమేష్ (మండల ప్రెసిడెంట్), గురవరాజు పల్లి దేవరపల్లి సైనాథ్ , గుత్తి వారి పల్లి మంజుల, జి పాలెం బత్తేమ్మ, కరకంబాడి కొండారెడ్డి ఈశ్వరమ్మ, కొత్రమంగళం మదన్మోహన్ రెడ్డి, కృష్ణాపురం ముద్దు రాయలు, ఆర్ మల్లవరం ముని వెంకటరామిరెడ్డి, రేణిగుంట నాగేశం, శ్రీనివాస సదాశివపురం శ్యామల, సురప్పకసం సుధా, తండ్లం సోమలత, తూకివాకం మునిశేఖర్ రెడ్డి, వేదల చెరువు శోభ, వెంకటాపురం సుశీల,విప్పమాన పట్టెడ లక్ష్మీపతి సర్పంచులు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో తనపై నమ్మకంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పంపిణీలో వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతకుముందు, తమపై పూర్తి విశ్వాసంతో తమకు సర్పంచ్ పదవులను కట్టబెట్టి, గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి ని గజమాలతో సత్కరించి, పుష్పాభిషేకం నిర్వహించి తమ ఆత్మీయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమకు సర్పంచులుగా పనిచేసే అవకాశం కల్పించి, నిరంతరం అండగా నిలిచిన మధుసూదన్ రెడ్డి కి ఎప్పటికీ రుణపడి ఉంటామని సర్పంచులు ఉద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,దయాకర్ రెడ్డి, మహదేవరెడ్డి, జాన్ బాబు, కో ఆప్షన్ మెంబర్ అస్సాన్, గణేష్ రెడ్డి, ఇంద్రమ్మ, రమణ, ఇంబనాథన్, గుణశేఖర్ రెడ్డి, ఖాదర్బాషా,లోహి పల్లం తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధి మాటలకే పరిమితం కాకూడదు

**రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యం**

**కర్నూలు ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో అనేక హామీలు, ఆశలు ప్రజల్లో నెలకొని ఉన్నాయని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం ప్రజలకు ఇంకా గుర్తు ఉందని అప్పట్లో ఆ హామీ ఆశాజనకంగా కనిపించినప్పటికీ, కాలక్రమేణా అది అమలులో నిలిచిపోయినట్టే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. ఇప్పుడు రాయలసీమ ప్రజలు మరోసారి తమ హక్కైన అభివృద్ధిని కోరుతూ స్వరమెత్తు కోవాల్సిన సమయం వచ్చిందన్నారు. రాయలసీమ ప్రాంతం ఎప్పటినుంచో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందింది అని నీటి కొరత, పరిశ్రమల లేమి, ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలు ఇక్కడి ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి అన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రత్యేక ప్యాకేజీ ఒక ఆశాకిరణంగా భావించబడింది అని అయితే, కొంతకాలం అమలు చేసిన చర్యలు తర్వాత ఆగిపోవడం ప్రజల్లో నిరాశను మిగిల్చింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం అత్యవసరం అన్నారు



గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి ఏ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం లో రైతాంగానే దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. రైతులకు సమృద్ధిగా నీరు అందితేనే వ్యవసాయం బలపడుతుంది. అలాగే తాగునీటి సమస్యను పరిష్కరించడం కూడా కీలకం. అనేక గ్రామాలు ఇప్పటికీ శుద్ధమైన తాగునీటికి దూరంగా ఉన్నాయి. ఇది కేవలం అభివృద్ధి సమస్య మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కూడా. ఇక పరిశ్రమల స్థాపన, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి అవసరం. రాయలసీమలో పెట్టుబడులు పెరిగితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అన్నారు. అంతేకాకుండా ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయి.. లేనిపక్షంలో ఉద్యమాలు చేయక తప్పదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ప్రత్యేక ప్యాకేజీ అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ నైతిక బాధ్యత. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే మాటలు కాదు, కార్యరూపంలో చూపాల్సిన సమయం ఇది. రాయలసీమ అభివృద్ధి కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన అంశం కాదు, అది మొత్తం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పునాది. అందువల్ల కేంద్రం వెంటనే స్పందించి, ప్రత్యేక ప్యాకేజీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. అప్పుడే రాయలసీమ ప్రజల ఆశలు నెరవేరతాయి, ప్రాంతం నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది అని ఆయన తెలిపారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై ఎమ్మార్వో కు
# వినతి పత్రాన్ని అందించిన మాజీ ఎంపీటీసీ

**తాళ్లపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న ఏలూరు జిల్లా కేటాయించిన ఓపెన్ ఇసుక రీచ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ తవ్వకాలు,




రవాణా సాగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు పెదపాటి కృష్ణ మోహన్ (నాని) తాళ్లపూడి మండల జనసేన ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము శుక్రవారం తహసిల్దార్ లక్ష్మీ లావణ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరపాలని అలా కాకుండా నిబంధనలు తుంగలోకి తొక్కి రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా తవ్వకాలు రవాణా సాగిస్తున్నారని భారీ యంత్రాలను ఉపయోగించి 15 అడుగుల లోతుగా ఇసుక తవ్వడం జరుగుతుందన్నారు. ఆ తవ్విన గోతులలో ప్రమాదవశాత్తు ఎవరైనా పడితే మరలా పైకి రాలేని పరిస్థితి ఉందని అలాగే ఒక బిల్లుతో లేదా బిల్లులు లేకుండా పరిమితికి మించి లారీ లలో ఇసుకను తరలిస్తున్నారని లారీల నుంచి జారిపడిన ఇసుక రోడ్డుపై పడడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికావడం జరుగుతుందన్నారు. కొందరి ధన దాహాన్ని తీర్చుకోవడం కోసం చేసే పనుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా అధికారులు ఇసుక ర్యాంపుల పై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పారాక్వాట్ గడ్డిమందు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత**

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బయ్యారం గ్రామంలోని





మన గ్రోమోర్ సెంటర్,శ్రీ లక్ష్మీ గణేష్ ఎరువుల దుకాణం, కొత్తపేట గ్రామంలోని మదీనా ట్రేడర్స్, మరియు కంబాలపల్లి సోసైటీ వద్ద ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, విక్రయ విధానం రైతులకు సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా మండలంలోని ఎరువుల డీలర్లు ఎవరూ కలుపు మందు 'పారాక్వాట్ ను విక్రయించకూడదని ఆదేశించారు. అనంతరం కస్తూరిన గరం, కంబాలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ,తేమ శాతం పరీక్షలు,తూకం విధానం రైతులకు చెల్లింపులను పరిశీలించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు,విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

**తాళ్లపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ఎన్నడూ లేని విధంగాఈ మధ్యకాలంలో తాళ్లపూడి మండలం లో ఉన్న ఇసుక ర్యాంపులపై గ్రామ ప్రజల నుండి అధికారులకు కోకోల్లెలుగా



ఫిర్యాదులు వెళ్లడం నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న పలు ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కే. ఆనందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపులలో లారీ కు అధిక లోడు వేసినా, బిల్లు లేకుండా ఇసుక అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఇసుక లారీల నుండి రోడ్లపై పడిన ఇసుకను ప్రతిరోజు ప్రతిరోజు శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి ఒక ఇసుక లారీ పూర్తిగా టార్పాలిన్ కట్టుకుని వెళ్లాలని లేని క్రమంలో లారీ సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. ఆర్డీవో తో పాటు తాళ్లపూడి మండల రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మండలంలో ఉన్న ఇసుక ర్యాంపులకు రెవెన్యూ ఆధ్వర్యంలో వీఆర్వో లకు డ్యూటీలు వేయడం జరిగిందని ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య తెలిపారు.

# గోశాలకి ముప్పైవేలు వితరణ

**చౌడేపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం



ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి గోశాల కు చౌడేపల్లికి చెందిన నున్నా శ్రీనివాసులు, నున్నా విజయ్ కుమార్,కుటుంబ సభ్యులు కలసి గోశాల నిర్వహణకు శుక్రవారం ముప్పైవేల ఒక్కరూపాయి విరాళం కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ ఏకాంబరం కు అందించారు. అనంతరం వారు కుటుంబ సమేతంగా కుంకుమార్చనలో పాల్గొన్నారు.ఈఓ, ఉపకమీషనర్ వారికి అమ్మవారి దర్శనబాగ్యం కల్పించి,తీర్థప్రసాదాలు అందించారు.

## అకస్మికంగా పోలీస్ స్టేషన్‌ను
# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కుప్పం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోనిరామకుప్పం మండలం పోలీస్ స్టేషన్ ను చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం



రామకుప్పం పోలీస్ స్టేషన్ లోని ప్రతి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు, కేసుల డైరీ , క్రైమ్ రికార్డులనుఆయన పరిశీలించారు.ఈ తనిఖీలో చిత్తూరు జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, కుప్పం డి.ఎస్.పి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికంటు టీకాలను
# రైతులు తప్పక వేయించాలి:డాక్టర్ నాగరాజు

**డోన్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద పశువులకు గాలికంటూ నివారణ టీకాలను ప్రతి ఒక్క రైతు వేపించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య ఏడి డాక్టర్ ఆర్.నాగరాజు తెలిపారు.శుక్రవారం డోన్ మండలం తాటిమానుకోత్తురు గ్రామంలో నిర్వహించిన పశువులకు ఉచితంగా గాలికంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలోనాలుగు నెలలు పైబడిన దూడలకు టీకాలు వేశారు.గ్రామంలో నేపియార్ బహువార్షిక పశు గ్రాస రకాన్ని రైతులతో కలిసి పరిశీలించారు.అనంతరం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద పశువులకు 16-03-2026 నుండి 29-04-2026 వరకు ఉచితంగా గాలికంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని కావున డోన్ మండలనికి చెందిన పశువుల రైతులు ఈ అవకాశన్ని సాధ్వినియోగం చేసుకోవాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. గాలికంటూ వ్యాధి లక్షణాలు క్రింది విధంగా ఉంటాయని తెలియజేస్తూ వాటి యొక్క లక్షణాలు తీవ్రమైన



జ్వరం నీరసం,నోటి నుండి తీగల మాదిరిగా చొంగ కారణం నోరు మరియు గిట్టల మధ్య పుండ్లు రావడం,కొద్దిపాటి ఎండ కూడా రుప్పడం,చూడి పశువులు ఇసుకపోవడం,పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవుట వలన రైతులకు ఆర్థిక నష్టం సంభవించడం,పాలు త్రాగే దుడలలో పై లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వహించిన ఎడల పశువులు చనిపోవడం జరుగుతుందని వ్యాధి యొక్క లక్షణాలను తెలియజేశారు. అలాగే గాలికంటూ వ్యాధి నివారణ టీకాల వలన వ్యాధి సోకిన తాడిపశువుల్లో తగ్గే పాల ఉత్పత్తి శాశ్వతంగా నివారించవచ్చని, వ్యాధి సోకిన మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చని దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి టీకాలు ఉపయోగపడతాయని, వేసవిలో పశువుల యజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ పశువులను మేత కోసం ఉదయం 10 గంటల లోపే పొదలాలని మరియు ఆరు గం టల తర్వాత మేపుకోవాలని పశువుల పాకలు గోన సంచు లతో కట్టి మిల్లను రోజుకు రెండు మూడుసార్లు చల్లాలని పశువులకు పరిశుభ్రమైన మంచినీటిని తాగించాలని తెలిపారు.

సూర్య జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం 11 ఏప్రిల్, 2026

# నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

**సీతారామపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ఉదయగిరి 132/33 కెవి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా 33 కెవి సీతారామపురం ఫీడర్ మెయిన్ విద్యుత్ సరఫరాను నేడు (శనివారం) ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఎ.శ్రీహరి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.



### రాష్ట్ర ఇండస్ట్రీస్ మరియు కామర్స్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రిని కలిసిన

# పార్వతీపురం ఎమ్మెల్యే

**పార్వతీపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** రాష్ట్ర ఇండస్ట్రీస్ మరియు కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తాను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శుక్రవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గారితో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ వచ్చేనెల మా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి హాజరుకావాలని మంత్రి గారిని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటి ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని మంత్రి గారిని కోరడం జరిగిందన్నారు. పార్వతీపురంలో ఇండస్ట్రీస్ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి సహకరించాలని మంత్రి గారిని కోరడం జరిగిందన్నారు. దీనికి మంత్రిగారు స్పందిస్తూ ఎంఎస్ఎంఈ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ పార్కు తొందర్లోనే ఏర్పాటు చేయడానికి హామీ ఇచ్చారని, వాటి ప్రారంభోత్సవానికి కూడా హాజరు అవుతానని మంత్రిగారు చెప్పడం జరిగిందన్నారు.



### గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

# అందించాలి : గిత్త..

**రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ కు భూమి పూజ**

**అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**నందికొట్కూర్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య వైద్యాధికారులకు సూచించారు. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో రూ. 36 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సెంటర్ కు ఎమ్మెల్యే గిత్త జయసూర్య భూమి పూజ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు ప్రభుత్వ శాఖల అధికారులు ..టిడిపి మండల నాయకులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పై అంగన్వాడీ కార్యకర్తను అడిగి ఆరా తీశారు. మామ్.. శ్యామ్ ఎంతమంది పిల్లలు ఉన్నారా... టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.అంతేగాక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) ద్వారా లక్ష్మాపురం మరియు గణపురం గ్రామానికి చెందిన బొబ్బటి జయరాం రెడ్డి కి రూ.47726/- సలీం భాష కి రూ. 25000/- శంకరమ్మ కి రూ 42000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపీడీవో సుమిత్రమ్మ, టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు గోవిందు , షమీన్ , రామకృష్ణ, మద్దిలేటి గౌడ్, బుస గౌడ్, టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన

# సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు

**తాళ్లపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** రైతు భరోసా నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని రైతును రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రధానంగా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని పండించిన చివరి ధాన్యపు గింజ వరకు గిట్టుబాటు ధరతో ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని ధాన్యాన్ని తరలించిన 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ కావడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలను మరియు టర్పాలిన్ లను కూడా అందిస్తున్నామన్నారు రైతులందరూ కూడా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. వ్యవసాయ అధికారి రుచిత మాట్లాడుతూ రైతులకు సరిపడా నాణ్యమైన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇష్టం వచ్చిన మిల్లుకి ధాన్యాన్ని తరలించుకోవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నామా రంగయ్య, టిడిపి నాయకులు సిద్ధన్న రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన, తిరుమలశెట్టి సత్యనారాయణ, వీరిశెట్టి రాంబాబు,రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# గ్యాస్ గోడౌన్ ను తనిఖీ చేసిన తహశీల్దార్ నాగరాజు

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలంలోని గ్యాస్ పంపిణిలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం బయ్యారం మండలం కేంద్రంలోని రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ లో బుకింగ్,గోడౌన్‌లో నిల్వ, డెలివరీ గురించి అడిగి తెలుసుకున్నారు.పలు రికార్ధులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్యాస్ అధిక ధరలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.గ్యాస్ అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల ప్రజలందరూ ఇబ్బంది లేకుండా గ్యాస్ తీసుకోవచ్చాన్నారు.గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన గురి కావద్దని వంట గ్యాస్ వినియోగదారులకు సూచించారు.ఆన్లైన్ లో బుక్ చేసుకొన్న వారికి నిర్ణీత గడువులోపల గ్యాస్ మీ ఇంటి వద్దకే గ్యాస్ ఏజెన్సీ వారు డెలివరీ చేస్తారన్నారు.ప్రజల ఎవరు ఆందోళన చెంద వలసినఅవసరం లేదన్నారు. తహశీల్దార్ వెంట ఆర్ఐలు ఉపేందర్,సందీప్ తదితరులు ఉన్నారు.





# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో పరిటాల సునీత

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలోని జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి రాప్తాడు శాసనసభ్యులు, మాజీ మంత్రి పరిటాల సునీత విచ్చేశారు. ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ధర్మకర్తల మండల సభ్యులు వాకచర్ల గుర్రపు శెట్టి, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, సంబంధిత ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**సీతారామపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** సీతారామపురం లోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి. చెన్నారెడ్డి నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం యాక్షన్ ప్లాన్ యొక్క ప్రణాళిక పై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి నాణ్యమైన దిగుబడులను సాధించడానికి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. భూమిని ఎల్లప్పుడూ పచ్చదనంగా ఉంచడానికి నవధాన్యాలు చల్లుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ పవన్, ఎఫ్ఎంటి లు బక్క రవి, మహాలక్ష్మమ్మ, మాలి బాబు, ఎంఎంఎల్ఎఫ్ శివశంకర్ రెడ్డి, ఐసిఆర్పి ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# మాజీ సర్పంచులకు సత్కారం

**కుప్పం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందిన 14 మంది మాజీ సర్పంచులకు కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కారం చేశారు. సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో గత ఐదేళ్లపాటు సర్పంచులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్. మునిరత్నం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# డిఎల్పిఓ ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చును

**- డిప్యూటీ ఎంపిడిఓ**

**చౌడేపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలంలోని ?పంచాయతీ పిడిఓలకు డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ సలహాలు, సూచనలు ఇస్తూ,పంచాయతీ పిడిఓలు ఐవిఆర్ఎస్ కాల్స్ ప్రతి గ్రామ పంచాయతీలు వస్తున్నాయి.కావున మీరందరూ ప్రజలకు అవగాహన కల్పించి ఒకటి నొక్కాలని తెలియజేయవలెను. ఈసారి కమిషనర్ ఆదేశాలు మేరకు 80 శాతం కన్నా తక్కువగా ఉన్న పిడిఓలకు చర్యలు తీసుకుంటా రని ఆదేశించి ఉన్నారు.కావున ప్రతి పిడిఓలు జాగ్రత్తగా మీ పరిధిలో ఉన్న ప్రజలందరికీ అవగాహన కల్పించాలి.ఈ విషయము నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వచ్చి చేయవలెను.ప్రతి పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా డోర్ టు డోర్ తడి చెత్త పొడి చెత్త కలెక్షన్ తప్పకుండాతప్పకుండా చేయవలెను. డోర్ టు డోర్ కలెక్షన్ చేసినప్పుడు మీరు కూడా నోట్ క్యాంపులో ఫోటోలో మీరు కూడా ఉండవలెను. గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు డోర్ టు డోర్ కలెక్షన్ కు పోతున్నారా లేదా అని అడుగుతున్నారు. కాబట్టి డోర్ టు డోర్ కలెక్షన్ చేసినప్పుడు మీరు కూడా ఫోటోలో ఉండవలెను.స్వామిత్వ సర్వే పెండింగ్ లేకుండా చేయవలెను.ప్రతిరోజు మంచినీటి ట్యాంకులకు క్లోరినేషన్ చేయించవలెను.ప్రతి 15 రోజులకు ఒక్కసారి మంచి నీటి ట్యాంకులను శుభ్రము చేయించవలెను.సచివాలయంలో ఇంజనీర్ ఇంజనీర్ అసిస్టెంట్లు మంచినీటి ట్యాంకులను శుభ్రము చేస్తున్నారా లేదా తనిఖీ చేయవలెను.ఇంజనీర్ అసిస్టెంట్ వాటర్ టెస్టింగ్ కూడా చేయవలెను.ప్రతి సచివాలయం సిబ్బంది మీకు సహకరించే విధముగా చర్యలు తీసుకోవలెను.పంచాయతీలోఏదైనా సమస్యలు పరిష్కరించకపోతే పంచాయతీ పిడిఓలదే పూర్తి బాధ్యత అని,ఎలక్షన్ వర్క్ కూడా పూర్తి చేసి ఆమోదం కొరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం తప్పకుండా పంపించవలెను.పంచాయతీపిడిఓలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారం చేసే విధంగా చర్యలు కూడా మీరు తీసుకోవలెను.చౌడేపల్లి మండలానికి అధికారులు తనిఖీ చేయవచ్చు సమాచారం అందినది.డిల్పిఓ చౌడేపల్లి మండలం ఏ సమయంలో తనిఖీకి రావచ్చు కావున పంచాయతీ పిడిఓలు పై తెలిపిన అంశాలు పై దృష్టి సారించాలని డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ తెలియజేశారు.

# ఘనంగా మన ఊరు మన జెండా కార్యక్రమం

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తిలోని వి.ఎం.సి సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో 'మన ఊరు మన జెండా' కార్యక్రమాన్ని బిజెపి నాయకులు లోకేష్ యాదవ్, ఇర్ల రాజా, యతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజెపి నాయకులకు కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు , కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ కోలా ఆనంద్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో పార్టీ బలపాటుకు కార్యకర్తలు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో బిజెపి కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. 'మన ఊరు మన జెండా' కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడం ముఖ్య లక్ష్యమని వివరించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు జెండాలను పంపిణీ చేసి, ప్రతి ఇంటిపై పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కూడా పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటోవాలా గోడు పట్టేది ఎవరికో..?

**హుకుంపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండల ఆటో యూనియన్ నాయకులు తమకు కనీస సదుపాయాలను కల్పించాలని కోరుతూ మండల తహసీల్దార్ వారికి, మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడుకు మరియు పంచాయితీ సచివాలయం అధికారులకు వినతి పత్రం అందించాం అని హుకుంపేట ఆటో యూనియన్ పూర్వపు నాయకులు టి క్రిష్ణరావు ప్రస్తుత అధ్యక్ష కార్యదర్శులు కె సూరి,డి మధు, కె గోవింద్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దాదాపు 150-200మందివరకు ఆదివాసి నిరుద్యోగులు ఆటోలు ద్వార స్వయం ఉపాధి పొందుతున్నాం అన్నారు మాలాంటి వారికి ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సబ్సిడీ పై రుణాలు ఇవ్వాల్సి ఉన్నా .ఆ దిశగా స్థానిక ఐటిడిఎ గాని, ప్రభుత్వం గానీ దృష్టి సారించలేదు అన్నారు. మండిపడ్డారు కనీసం ట్రైకర్ రుణాలు అయినా అందించలేదు అని వాపోయారు.ప్రైవేటు వడ్డీ వ్యాపారులు వద్దనుండి అధిక వడ్డీలతో అప్పులుచేసి సొంతంగా ఆటోలు కొనుక్కొని వాటిద్వారా జీవనోపాధి పొందుతున్నామని వారు తెలియజేశారు. హుకుంపేట మండలకేంద్రంలో కనీసం ఆటోలు పార్కింగ్ కోసం స్థలం లేదన్నారు, స్థిరమైన సీరియల్ పాయింట్ కూడా లేక ప్రయాణికులు మరియు ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునాము అని అన్నారు. ఈ సమస్య పై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆటోలు పార్కింగ్ కోసం అలాగే సీరియల్ పాయింట్ కోసం స్థలం కేటాయించాలనీ వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోనీ వర్తకులు వారి వారి షాపుల్లోని సరుకులు ప్రధాన రోడ్డుపైకి ఇరువైపుల దుఃఖాణాలు పేర్చుకొని వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందన్నారు.ఈ క్రమంలో ఆటో డ్రైవర్ కస్టమర్లను దించడమో,లేక ఎక్కించడమో చేస్తే పోలీసులు ప్రత్యక్షమై వారినే వాహనాలు పక్కకు తీసేయాలంటూ హెచ్చరిస్తున్నారు. తప్పా రోడ్డుపై దుకాణాలవారికి కనీసం హెచ్చరిక. అయినా చేయరు అని యూనియన్ నాయకులు. అన్నారు. తక్షణమే రోడ్డుకీరువైపుల ఉన్న దుకాణాలు తొలగించాలన్నారు.ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వేములలో రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

**నేరాలకు దూరంగా ఉండాలని కఠిన హెచ్చరిక:ఎస్సై. ప్రవీణ్ కుమార్**

**వేముల ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** వేముల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రౌడీ షీటర్లకు ఎస్సై ప్రవీణ్ కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి




భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకూడదని కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ, చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సహకరించాలని, మంచి మార్గంలో నడుచుకుంటూ జీవనం సాగించాలని రౌడీ షీటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా

## సరఫరా నిలిపివేత

**వేంపల్లె ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు శనివారం వేంపల్లి, చక్రాయపేట మండలాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇఇ వెంకట



నాగేంద్ర తెలిపారు. వేంపల్లి లోని 132 కె వి ఎస్ ఎస్ లో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 8:30 నుండి 10 : 30 వరకు వేంపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అలాగే చక్రాయపేట 220 కేవీఎస్ఎస్ లో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు చక్రాయపేట మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని డిఇఇ వెంకట నాగేంద్ర విజ్ఞప్తి చేశారు.

### బిజెపి అధ్యక్షుడు ఇండుగుల రామకృష్ణను

## పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షులు ఇండుగుల రామ కృష్ణ ను పరామర్శించిన కొవ్వూరు



నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, అనంతరం ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన తో పాటు వేగేశ్వరపురం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కైగాల శ్రీనివాసరావు, మద్దిపట్ల శివరామకృష్ణ, కంటమణి రామకృష్ణ, మల్లిపూడి రాజేష్ మరియు కూటమి నాయకులు ఉన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంపై అవగాహన

**నగరి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** నింద్ర డ్రగ్స్ వద్దు బ్రో అని నింద్ర ఎస్సై మల్లికార్జున అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన నింద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే



విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రోఅనే కార్యక్రమం పై చిత్తూరు జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ ముఖ్యంగా గంజాయి వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు మానసిక మరియు శారీరిక దుష్ప్రభావాల గురించి తెలియజేశారు డ్రగ్స్ అలవాటు వల్ల విద్య భవిష్యత్తు మరియు కుటుంబ జీవితం ఏ విధంగా దెబ్బతింటుందో అవగాహన కల్పించారు అదేవిధంగా ఎవరైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 19 72 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని యువత బ్రతుకు ఉండే ఆరోగ్యకరమైన జీవన విధానా న్ని అనుసరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఈగల్ హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు


### వేసవిలో త్రాగునీటి నివారణకు

## ప్రత్యేక చర్యలు...!

**పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తనీయం**

**పైపులైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

**నందికొట్కూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పట్టణంలో ని వివిధ కాలనీలో వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తినీయకుండా ప్రత్యేక నివారణ చర్యలు తీసుకున్నట్లు





నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో వివిధ కాలనీలను ఆయన పరిశీలించారు. నీటి సమస్య లేకుండా హాజీనగర్ ,సాయిబాబా పేట ,బాలవేంకట గోడౌన్ బ్యాక్ సైడ్ , హౌసింగ్ బోర్డు ,గ్యాస్ ఆఫీస్ లైన్ లో కొన్ని లైన్స్ కు నూతనంగా బోర్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది ఆ ఏరియా నీటి సమస్య లేకుండా తీరుతుంది మున్సిపల్ కమిషనర్ తెలిపారు. .పట్టణంలో వేసవి కాలంలో అన్ని కాలనీలలో నీటి సమృద్ధిగా ,నీటి సరఫరా జరిగేలా చూడాలని డీఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్ ను ఆదేశించారు. కాలనీలో కొళాయిలకు నీటి సరఫరా చేసినపుడు వాటర్ మాన్ అన్ని లైన్స్ కు వాటర్ సరఫరా వెతుందో లేదో చెక్ చేసుకోవాలి అని సూచించారు. ఏదైనా నీటి సమస్య ఉంటే కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు తెలిపితే వెంటనే స్పందించి కంప్లైంట్ క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు.

# కచ్చితమైన సమాచారంతో జనగణన నిర్వహించాలి

**ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు కీలక బాధ్యతలు...స్వీయ గణనకు అవకాశం - మే 1 నుంచి ఫీల్డ్ సర్వే ప్రారంభం**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** నగరంలో జనగణన ప్రక్రియను ప్రణాళికబద్ధంగా, పకడ్బందీగా







నిర్వహించాలని కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ రాహుల్ మీనా సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మొదటి విడత ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.క్షేత్రస్థాయిలో జనాభా, ఇళ్ల లెక్కింపులో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లదే కీలక పాత్ర అని ఆయన తెలిపారు. మే 1 నుంచి 30 వరకు ఇళ్ల జాబితా, గణన చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి నిర్మాణ విధానం, సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు వంటి అంశాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. మొత్తం 32 ప్రశ్నలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.డేటా నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల వివరాలను గోప్యంగా, సురక్షితంగా ఉంచడం బాధ్యతగా భావించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్‌లలో ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. ల్యాండ్‌మార్క్ గుర్తింపు, కచ్చితమైన డేటా నమోదు, డేటా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇక ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునే స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయం కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈనెల 16 నుంచి 30 వరకు వెబ్‌సైట్ ద్వారా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రజలు నమోదు చేసిన వివరాలను అనంతరం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ధృవీకరిస్తారని చెప్పారు.భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నగర ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు.

### అర్జీలను త్వరగా...

## పరిష్కరించండి... ఎమ్మెల్యే

**సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా పరిష్కార వేదిక**

**అల్లూరు గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నందికొట్కూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వివిధ సమస్యలపై గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే






గిత్త జయసూర్య అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సమావేశాన్ని గ్రామం లో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి మార్గదర్శకులు కార్యకర్తలేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచే కర్యకర్తలే పార్టీకు నిజమైన పట్టు కొమ్మలని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మై టీడీపీ యాప్‌లో పార్టీ నిర్దేశించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మండల కూటమి గ్రామ నాయకులు పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నన్నయ్య యూనివర్సిటీ ఘనంగా

## స్నాతకోత్సవాలు


**గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో కార్యక్రమం**

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** రాజానగరం నియోజక వర్గంలోని ప్రతిష్టాత్మక శ్రీ ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో 16వ, 17వ స్నాతకోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దుశ్శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్, ఆర్డీవోతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవం విద్యార్థుల విజయాలకు ప్రతీకగా నిలిచింది.







### నిబంధనలు పాటించని డయింగ్ యూనిట్లు

## మూసివేయడం ఖాయం : ఆర్డీవో అనుపమ

**నగరి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** డైయింగ్ యూనిట్లతో పరస్పర సంబంధం ఉన్న విభాగాల అధికారులు ఇచ్చే నివేదికలను అనుసరించి డైయింగ్ యూనిట్లపై చర్యలు తీసుకుంటామని ఆర్డీవో అనుపమ అన్నారు. నగరిలో వేళ్లూనుకుపోయిన హానికర రసాయన రంగునీటి సమస్యను ఓ కొలిక్కితేవడానికి స్థానిక పర్యావరణ పరిరక్షణ సమితి వారు కోరిన మేరకు అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం నగరి మున్సిపల్ కార్యాలయంలో ఆమె విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, భూగర్భజలాలు, అగ్నిప్రమాద నివారణ శాఖ, ఆరోగ్య శాఖ, పరిశ్రమల శాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగాల అధికారుల వద్ద వారి శాఖాపరంగా డైయింగ్ యూనిట్లు ఏ మేరకు అనుమతులు తీసుకున్నారు. అలా తీసుకోకుంటే వారిపై ఎలాంటి చర్యలు చేపట్టవచ్చును. నిబంధనలు పాటించకుండా యూనిట్లు వదిలే రసాయన రంగు నీటి కారణంగా ఎదుర్యే పర్యావరణ సమస్యలు, ఆరోగ్య సమస్యలు వివరించాలని ఆయా విభాగాల అధికారులను కోరగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 20 మంది కంటే ఎక్కువ వర్కర్లను నియమించుకున్న ప్రతి పరిశ్రమ తమవద్ద అనుమతులు పొందాల్సి ఉందన్నారు. అయితే నగరిలోని డైయింగ్ యూనిట్లలో అతితక్కువ యూనిట్లే అనుమతి పొందాయన్నారు. ఫైర్‌ఇన్‌స్పెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ డైయింగ్ యూనిట్ల వారు భారీ బాయిలర్లు కలిగివున్నారని అయితే ఎవ్వరై అగ్నిప్రమాదశాఖ నుంచి అనుమతులు పొందలేదన్నారు. ఈ యూనిట్లు ఉండే చోట 16 మీటర్ల రోడ్డు ఉండాలని అయితే పలు ప్రాంతాల్లో బండికూడా వెళ్లలేని విధంగా ఇరుకురోడ్లలో యూనిట్లు ఉన్నాయన్నారు. ఇరిగేషన్ డీఈఈ రామ్‌ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డైయింగ్ యూనిట్లను నీటివనరులైన నది, చెరువు, గుంట,



నీటిపారుదల కాలువల పక్కన పెట్టుకోరాదని నీటివనరులకు 500 మీటర్ల దూరంలోనే పెట్టుకోవాలన్నారు.

**పరీక్షలో తాగడానికి అనువుకాదని తేలింది ...** ఇరిగేషన్ ఏఈ రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇదివరలో నగరి పట్టణంలోని పలు ప్రాంతాలో ర్యాండంగా నీటిని పరీక్షించడం జరిగిందని అవి వినియోగానికి అనువుకాదని తేలిందన్నారు. యురేనియం అధికశాతం ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యులు కార్తిక్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు చర్మవ్యాధులు, క్యాన్సర్ కేసులు, కిడ్నీ బాధితులు ఎక్కువయ్యారన్నారు. ముఖ్యంగా నగరి మండలంలోని మాంగాడు, నింద్ర మండలంలోని కొత్తూరూరు, పాతారూరు ప్రాంతాల్లో ఈ కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈఈ ప్రణీత్‌రావ్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి యూనిట్లు అనుమతి పొందినా అప్‌డేట్ చేసుకోలేదన్నారు. నిబంధనలను పాటించడం లేదన్నారు. గతంలో అన్ని విభాగాల అధికారుల అనుమతి వచ్చిన పిదపే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతిచ్చేదని ప్రస్తుతం సింగిల్‌విండో సిస్టమ్ పెట్టేయడంతో డైరెక్ట్‌గా అనుమతులు వచ్చేస్తున్నాయన్నారు. దీంతో అవి నదుల పక్కన ఉందా, నివాసాల పక్కన ఉందా, వీధులు 30 అడుగులు ఉందా అనేవి మా విభాగం గమనించలేకపోతోందన్నారు. అవి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగం వారు పరిశీలించాలన్నారు. దీనిపై కమిషనర్ బాలాజినాయక్ మాట్లాడుతూ ఏ యూనిట్‌కు మున్సిపాలిటీ నుంచి అనుమతి లేదన్నారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ విభాగాల వారిగా నివేదికలను తనకు అందించాలన్నారు. అనంతరం రైతులు, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యుల తాము రసాయన రంగునీటి కారణంగా ఎదుర్కొనే సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం డైయింగ్ యూనిట్ల యజమానులు మాట్లాడుతూ ప్రజలకు బాధింపు ఉన్నందున తాము స్థలం చూపితే దూరప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే మాకు చూపుతామంటున్న స్థలంలో రోడ్డుకు నిధులు రాలేదని ఏపీఐఐసీ అధికారులు సూచించారని తెలుపగా దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ రోడ్డు ఏర్పాటుచేసే బాధ్యత తనదని ఆ సంగతి వదలి తాము చూపే ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధం కావాలన్నారు. అధికారులు ఇచ్చిన నివేదికలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతులతో వారం రోజుల్లో డైయింగ్ యూనిట్లకు అనుసంధానమైన అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రతి డైయింగ్ యూనిట్‌ను తనిఖీ చేస్తామని నిబంధనలను అతిక్రమించడం ఎవరు కనుగొన్నా ఆ యూనిట్‌ను వెంటనే మూసివేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వాణి, భూగర్భజలాల ఏహెచ్‌జీ స్వామినాథన్, డీహెచ్‌టీవో విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 11 ఏప్రిల్, 2026

# అనుమానాస్పద రీతిలో ఒకరు మృతి

**భైరెడ్డిపల్లి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలం లో తీర్థం గడ్డూరపు చెందిన కిట్టప్ప (45) అనుమానస్పద రీతిలో శుక్రవారం చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది.



కరెంటు మోటార్ పని కోసం ఆయన అక్కడికి వెళ్ళగా అక్కడ మరణించారు మృతదేహాన్ని ఇంటికి చేర్చారు ప్రమాదవశాత్తు జరిగిందా లేక హత్య అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు పక్కనే చెత్త గుట్టలు...

# స్థానికుల ఆగ్రహం..!

**డంపింగ్ యార్డు ఉన్నా పనితీరు శూన్యం**

**పంచాయతీ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

**తూర్పుగోదావరి/ కోరుకొండఏప్రిల్ 10సూర్య న్యూస్:** జిల్లా లోని కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి ఆనుకుని ఉన్న పార్కు ప్రాంతంలో పారిశుద్ధ నిర్వహణ పూర్తిగా





గాలికొదిలినట్టుగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా రోడ్డు పక్కనే పడవేస్తుండటం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది.ప్రతిరోజూ పార్కు, వ్యాయామశాల వద్ద చెత్త గుట్టలు పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది.గాలికి ఎగిరే చెత్త సమీప ఇళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని వారు చెబుతున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డు ఉన్నప్పటికీ, పారిశుద్ధ కార్మికులు సౌకర్యం కోసం ఎక్కడ పడితే అక్కడ చెత్త పారవేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై పంచాయతీ సెక్రటరీ స్పందించకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని తక్షణ చర్యలు తీసుకోవాలని, చెత్తను కచ్చితంగా డంపింగ్ యార్డులోనే వేయించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్

# నివారణ (హెచ్ పి వి) టీకాలు

**పి హెచ్ సి డాక్టర్.విజయ్ కుమార్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** బయ్యారం మండలంలో హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్ పి వి) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల



వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు..మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తో పాటు,నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (హెచ్ పి వి) టీకాలు ఉచితంగా అందించబడుతుందన్నారు.మన దేశంలో నమోదయ్యే 80 శాతం గర్భాశయ క్యాన్సర్ కేసులకు కారణమైన హై-రిస్క్ రకాల హ్యూమన్ పాపిల్లోమా వైరస్,గర్భాశయ క్యాన్సర్, (ముఖ్యంగా హెచ్పీవీ టైప్ 16,18) ప్రముఖ క్యాన్సర్లలో ఒకటిగా ఉందన్నారు.ఈ వ్యాక్సిన్ హెచ్ పి వి టైప్ 16,18తో పాటు టైప్ 6,11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

## ప్రజాదర్బార్‌లో పలు

# సమస్యల పైన వినతలు

**ప్రభుత్వ అధికారులతో మాట్లాడిన కూడా చైర్మన్ రూపనంద రెడ్డి**

**రైల్వే కోడూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పట్టణం లో రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ





ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా ఇంటి స్థలాలు, భూ వివాదాలు, వ్యక్తిగత సమస్యలతో పాటు వేసవి దృష్ట్యా ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిపై వినతులు సమర్పించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన రూపానంద రెడ్డి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎండాకాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజా దర్బార్ ద్వారా అందిన ప్రతి అర్జీని పరిష్కరించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జనతా వారధిలో ప్రజా సమస్యల స్వీకరణ..

**రాజానగరం నియోజకవర్గం నుంచి వినతుల వెల్లువ...త్వరిత పరిష్కారానికి చర్యలు: పిక్కి నాగేంద్ర**

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనే







లక్ష్యంతో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పాల్గొని వినతులను స్వీకరించారు. రాజానగరం నియోజకవర్గం పరిధి నుంచి స్మశాన వాటిక నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, భూమి సమస్యలు, ఆరోగ్య సంబంధిత అంశాలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ కొన్ని సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి కన్వీనర్ శివరామకృష్ణంరాజు, కో-కన్వీనర్లు యానాపు ఏసు, స్వామి సూర్యకిరణ్, కాలేపు సాయిరాం, పడాల హాతిరాం, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు కూలీ మృతి


**జగ్గయ్యపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పెనుగంచిప్రోలు మండలం వెల్దుర్తిపాడు గ్రామానికి చెందిన యర్రగర్ల మురహరి (50) జొన్నలగడ్డ గ్రామానికి శుక్రవారం తన



కుటుంబాన్ని పోషించుకోవడానికి,పొట్ట నింపుకోవడానికి కూలి పనుల నిమిత్తం వెళ్లి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వడ దెబ్బకు గురై మృతి చెందాడు. ఎండ వేడికి స్పృహ కోల్పోయిన మురహరిని పక్కన ఉన్నవాళ్లు దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి తీసుకు వెళ్లే ప్రయత్నంలో వుండగానే ఆయన తుది శ్వాస విడిచాడు.

## 12న మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

**యాడికి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మోడల్ స్కూల్‌లలో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను అధికారులు




వెల్లడించారు.ఈ పరీక్షను ఏప్రిల్ 12వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎన్. ఉష తెలిపారు.అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని, అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఈ పరీక్ష నిర్వహణపై డిపార్ట్‌మెంట్ అధికారిగా చిన్న పెద్దన్న పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడికి తలెత్తకుండా చర్యలు

**త్వరలోనే ప్రజలు దాహార్తికి జీఎస్ఎల్ఆర్ ట్యాంక్ ప్రారంభం ద్వారా విముక్తి**

**హోళగుంద ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రజల తాగునీటి కష్టాలకు కొత్తగా నిర్మించిన జీఎస్ఎల్ఆర్ ట్యాంక్, మోటార్ పంప్ హౌస్ ప్రారంభోత్సవం ద్వారా




ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. రూ. 19 లక్షల రూపాయల జెడ్పీ నిధులతో గ్రామంలో జీఎస్ఎల్ఆర్ ట్యాంక్ నిర్మాణంను పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అలాగే పంచాయతీ నిధుల ద్వారా 23 లక్షల రూపాయలతో పెద్ద సైజు పైప్లైనను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.ఈ వేసవి కాలంలో ఎట్టకేలకు ఈ ట్యాంక్ పనులు పూర్తి కావడంతో ఇక నీటి ఎద్దడికి చెక్ పెట్టినట్లు అవుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ నూతన జిఎస్ఎల్ఆర్ ట్యాంక్, ద్వారా తాగునీటి సరఫరా ప్రారంభించి ప్రజలు దాహార్తిని తీర్చేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ప్రవర్తన నియమావళి క్రమశిక్షణతో

# ముందడుగు వేయాలి

**:ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**నగరి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ప్రవర్తన నియమావళి క్రమశిక్షణతో విద్యార్థులు ముందడుగు వేసి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



పేర్కొన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఎన్నో సదుపాయాలను సమకూరుస్తోందని ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. రూ. 35 లక్షల నిధులతో నిర్మించిన కొత్త సెమినార్ హాలును ఆయన ప్రారంభించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి షీల్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రాజు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో

# ఎగ్ కార్ట్ పథకం ప్రారంభం

**కోనసీమ/రావులపాలెం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గ బండారు సత్యానంద రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు





కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ పథకాన్ని మున్సిపల్ ఎంప్లా య్మెంట్ అండ్ పావర్టీ అలివియేషన్ మిషన్ ఎం ఈ పి ఎం ఏ జాతీయ గుడ్ల సమన్వయ కమిటీ ఎన్ ఈ సి సి సంయు క్తంగా అమలు చేస్తున్నాయి.ఈ సందర్భంగా ఈతకోట గ్రామానికి చెందిన బంగారు సత్యవతి గారిని లబ్ధిదారుగా ఎంపిక చేసి, స్వయం సహాయక బృందం ఎస్ హెచ్ జి ద్వారా ప్రోత్సహించారు.ఈ పథకం కింద లబ్ధిదారునికి మొత్తం రూ.50,000 విలువైన సహాయం అందించారు. ఇందులో గుడ్ల బండి (స్టాల్) కోసం రూ.35,000, వంట పాత్రలు మరియు గిన్నెల కోసం రూ.15,000 మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము, యర్రంశెట్టి బుజ్జి, మాసా బత్తుల ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు బొరుసు సీతారత్నం, ఆత్మ కమిటీ డైరెక్టర్ మట్ట వెంకటరమణ, నాగిరెడ్డి లక్ష్మీనారాయణ, యర్రంశెట్టి సతీష్ బాబు కుడుపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎం ఈ పి ఎం ఏ సిబ్బంది, పాల్గొన్నారు.ఈ ఎగ్ కార్ట్ పథకం గ్రామీణ మహిళల సాధికారతకు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గ్రీవెన్స్ మీటింగ్‌లో వినతుల స్వీకరణ.... రూ.19.36 లక్షల ఆర్థిక సాయం అందజేత**







**తూర్పుగోదావరి /రాజానగరంఏప్రిల్ 10సూర్య న్యూస్:** బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ మరియు పార్టీ క్యాడర్ మీటింగ్‌లో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.అనంతరం మొత్తం రూ.19 లక్షల 36 వేల 985 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన పలువురికి ఈ ఆర్థిక సాయం అందజేశారు.రాజానగరం మండలంలోని ముక్కినాడ, భూపాలపట్నం, కలవచర్ల, రాధేయపాలెం, పాలచర్ల, నామవరం, సంపత్‌నగర్, మల్లంపూడి, చక్రద్వారబంధం, తోకాడ, పుణ్యక్షేత్రం, ఫరిజెల్లపేట, పల్లకాడియం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కోరుకొండ మండలంలోని కనుపూరు, గుమ్ములూరు, గరగాలపాలెం, జంబుపట్నం, దోసకాయలపల్లి, బిల్లద్దుపాలెం, కోరుకొండ, బోల్లెదిపాలెం గ్రామాలకు చెందిన వారికి సాయం అందింది.అలాగే సీతానగరం మండలంలోని చినకొండేపూడి, సింగవరం, మునికూడలి, ములకలంక, రాపాక గ్రామాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అవసరంలో ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం ఉపయుక్తంగా ఉపయోగపడుతుందని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



### జిల్లా బూత్ కమిటీల విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా

## పామూరు విజయ దీపక్ రెడ్డి



**రైల్వే కోడూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా అనుబంధ విభాగ కమిటీలలో పలు నియామకాలు జరిగాయి. ఇందులో భాగంగా కోడూరు నియోజకవర్గానికి చెందిన పాముదు జయదీపక్ రెడ్డిని జిల్లా బూత్ కమిటీల విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమించారు. ?ఈ సందర్భంగా జయదీపక్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికి, రాజంపేట ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథ్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రైల్వే కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొరముట్ల శ్రీనివాసులకి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డికి, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలకు, జిల్లా అధ్యక్షులకు మరియు ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, అంకితభావంతో పనిచేసి పార్టీ విజయాల్లో తనవంతు పాత్ర పోషిస్తానని ఆయన పేర్కొన్నారు.

## నేడు కావలిలో భారీ బైక్, సైకిల్ ర్యాలీ

### కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలి

### డాక్టర్ అంబేద్కర్ జయంతోత్సవ ఆహ్వాన ఆహ్వాన కమిటీ పిలుపు

**కావలి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఏప్రిల్ 14 ని పురస్కరించుకుని కావలి పట్టణంలో ఏప్రిల్ 11వ తేదీ




శనివారం ముందస్తు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్లు జయంతోత్సవ ఆహ్వాన ఆహ్వాన కమిటీ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు తుమ్మలపెంట రోడ్డులోని అంబేద్కర్ పార్క్ వద్ద నుంచి ఈ భారీ బైక్, సైకిల్ ర్యాలీ ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.అక్కడి నుంచి జండా చెట్టు, బ్రిడ్జి సెంటర్ మీదుగా బృందావన కాలనీ వరకు ఈ ర్యాలీ సాగుతుందన్నారు.బాబాసాహెబ్ ఆలోచనా విధానాన్ని చాటిచెప్పేలా ఒక క్రమపద్ధతిలో కనివిని ఎరుగని రీతిలో భారీ జనసమూహంతో ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో కులానికో పరిమితమైన వ్యక్తి కారని దేశ ప్రజలందరి కోసం అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడని వారు కొనియాడారు.భారతదేశ వ్యాప్తంగా ఆయన జయంతి ఉత్సవాలను పండుగలా జరుపుకోవడం ఎంతో ఆనందదాయక మన్నారు.కావలిలో ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంతోమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించారని వారందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా కావలి డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రజలందరినీ కలుపుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ అభిమానులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు ప్రజలందరూ ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డా బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవ ఆహ్వాన ఆహ్వాన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయంతోత్సవ ఆహ్వాన కమిటీ సభ్యులు ఎల్లంటి వెంకటేశ్వర్లు మేడికొండ సుకుమార్,పూజలు జయప్రకాష్,గంధం ప్రసన్నాంజనేయులు, దామెర్ల దేవదాసు,కె.రవీంద్ర కుమార్ జే.బాలు, వెంకటేశ్వర్లు , సుందరం,ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### కొన..సాగుతున్న మహానంది దేవస్థానం

## పాలకమండలి వివాదం..!

**మహానంది ఏప్రిల్10సూర్య న్యూస్ :** మహానంది దేవస్థానం పాలక మండలి ఏర్పాటు వివాదం కొన..సాగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం..!టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి మహానంది దేవస్థానం ఆలయ పాలకమండలి పై పలువురు కన్నేసారని తెలుస్తుంది. ఇందుకు సంబంధించి పాలక మండలి చైర్మన్, సభ్యులుగా కొన్ని పేర్లు బయటకు వచ్చాయి. మహానంది, బండి ఆత్మకూరు, నంద్యాల ప్రాంతానికి చెందిన కొందరి పేర్లు బహిరంగంగానే ప్రచారం జరిగింది. పార్టీలో సఖ్యత లేకపోవడంతో వారు కాదు.. వీరు.. వీరు.. కాదు.. వారు అనే ధోరణిలో స్థానిక ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కూటమి పార్టీలో కూడా కొందరు మా వర్గానికి చెందిన వ్యక్తి మహానంది దేవస్థానం చైర్మన్ గిరి వరించబోతుంది అన్న ప్రచార గత కొంతకాలం నుంచి ఎవరికి వారు ముమ్మరంగా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. మొదట మహానంది మండలానికి చెందిన రెండు పేర్లు చైర్మన్ గిరి కోసం పరిశీలన చేపట్టినట్లు ప్రచారం. ఇందులో భాగంగా అసమ్మతి చల్లార్చి ఓ వర్గానికి చైర్మన్ పదవి మరో వర్గానికి పాలకమండలిలో అధిక భాగం సభ్యులుగా నియమించుకునే విధంగా చర్చలు కొనసాగినట్లు తెలుస్తుంది. అంతా ప్రశాంతంగా జరిగిపోతుందన్న ఆశావాహులు దేవాదాయ ధర్మాదాయ శాఖకు దరఖాస్తులు ఓ ప్రజా ప్రతినిధి ఆదేశాల మేరకు దరఖాస్తు చేసినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన పలు దేవాలయాలకు పాలక మండళ్లను ఏర్పాటు చేసినట్లుగానే మహానంది దేవస్థానానికి కూడా పాలకమండలి ఏర్పాటవుతుందని ఆ ఆ..నందంలో ఉండగా కూటమి ప్రభుత్వంలో ఒక కుదుపు కుదిపినట్లుగా నంద్యాలకు చెందిన ఓ వ్యక్తి పేరు మహానంది దేవస్థానం చైర్మన్ గా ప్రచారంలోనికి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలం నుంచి ఆ వ్యక్తి పేరు ప్రచారంలో ఉన్న తర్వాత ఆ వ్యక్తి తాను మహానంది దేవస్థానానికి చైర్మన్ రేస్ లో లేనని ఆ పదవి తనకు సరిపోదని ప్రచారం చేసుకుంటున్నారు అని తెలుస్తుంది. ఏది ఏమైనా రాష్ట్రంలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు అవుతున్న మహానంది దేవస్థానం పాలకమండలి నియామకం మాత్రం సుప్త వస్తలో ఉండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు ప్రజాప్రతినిధుల మూడు ముక్కలాటలో భాగంగా మహానంది దేవస్థానం పాలక మండలి ఏర్పాటు ఇప్పట్లో జరిగే అవకాశం లేనట్లు తెలుస్తుంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో దీని ప్రభావం మహానంది, బండి ఆత్మకూరు నంద్యాల తదితర ప్రాంతాల్లో చూపే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న వర్గ విభేదాలే మహానంది దేవస్థానం పాలకమండలి ఏర్పాటుపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్రసారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2029 నాటికి మహానంది మండలం నంద్యాల రూరల్ లేదా అర్బన్ నియోజకవర్గానికి మారుతుందని దానిపై పట్టు కోసం కొందరు, ఎలాగూ పోతుంది కదా మనకెందుకులే అని ఒక వర్గం మిన్న కున్నట్లు ప్రచారం.

# కొమ్మనుతల గ్రామంలో గ్రామ సభ

### రౌడీ షీటర్స్ కదలికల పై ప్రత్యేక నిఘా...సిఐ.సీతారామరెడ్డి-ఎస్సై. జగదీశ్వర్ రెడ్డి

**లింగాల ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మనుతల గ్రామంలో గ్రామ సభ, రౌడీ షీటర్స్ కదలికలపై ప్రత్యేక నిఘా వారి ఇళ్లకు జియోటాగ్ , సైబర్ క్రైమ్ ,బాల్యవివాహాలు, చీటింగ్,సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం పులివెందుల రూరల్ సి ఐ. సీతారామిరెడ్డి లింగాల ఎస్.ఐ.జగదీశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో లింగాల మండలంలో కొమ్మనుతల గ్రామంలో పులివెందుల డి.ఎస్పీ బి. మురళి పర్యవేక్షణలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పులివెందుల రూరల్ సి ఐ సీతారామిరెడ్డి లింగాల ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూపేకాట, గంజాయి, అక్రమ మద్యం,నాటు సారా విక్రయిస్తే అటువంటి వారిపై పోలీసుశాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు,మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు , చీటింగ్ ,సోషల్ మీడియా పోస్టులు,పోక్స్ కేసుల వంటి వాటిపై గ్రామ సభ నిర్వహించారు. అదేవిధంగా నేరస్తులు,






రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాల నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ప్రజలు కూడా మీ గ్రామాలలో ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్నాఅపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లింగాల పి.ఎస్ ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి తెలియజేశారు.అందరూ కలసి మెలసి ఉండాలని సూచించారు.ఈ గ్రామ సభలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పోలవరం కాలువ గట్టు వివాదంపై

## రాజకీయ వేడి

### ఇళ్ల స్థలాల పేరుతో మట్టి అక్రమ తరలింపు..?

### జ్యోతుల నెహ్రూపై స్వతంత్ర అభ్యర్థి సూర్యచంద్ర విమర్శలు

**జగ్గంపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలో పోలవరం కాలువ గట్టు అంశం రాజకీయంగా చర్చనీయాంశమైంది. బూరుగుపూడిలోని తన నివాసంలో




నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం కాలువ గట్టుపై మట్టిని తరలించి, ఆ ప్రదేశంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించిన విషయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ప్రకటన వాస్తవానికి ప్రజలను మోసం చేసే ప్రయత్నమని ఆరోపించారు.ఇళ్ల స్థలాల పేరుతో కాలువ గట్టు మట్టిని అక్రమంగా తరలించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారని, నిజంగా నిరుపేదలకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశం లేదని సూర్యచంద్ర విమర్శించారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా వ్యవహరించాలనే డిమాండ్ చేస్తూఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు.

### వేసవిలో ప్రజలకు చల్లని

## నీటి అందుబాటు

### నేమకల్లు గ్రామ బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రం ప్రారంభం

**చిప్పగిరి ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** వేసవి కాలంలో ప్రజల త్రాగునీటి సమస్యలను పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ మాజీ మండల కన్వీనర్ లాయర్ షేక్షావల్లి తెలిపారు. శుక్రవారం చిప్పగిరి మండలం లోని నేమకల్లు గ్రామ ప ం చా య ( ీ ఆధ్వర్యంలో, కార్యదర్శి బాలన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా సంఘాల భాస్కర్,చంద్ర,కాంట్రాక్టర్ సుంకన్న, ఎస్సీ సెల్ నాయకుడు నాగరాజు తదితరులు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లాయర్ షేక్షావల్లి మరియు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి,శివప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.అలాగే వైకుంఠం జ్యోతి,శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజాసేవలో నిలిచిన పోలీసు సిబ్బందికి

## ఘన వీడ్కోలు

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రజాసేవలో ఉత్తమ సేవలు అందించి గోరంట్ల పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన రిటైర్డ్ ఎస్ఐ బాబు కి అలాగే తమ సేవలతో ప్రజల మన్ననలు పొందిన సాధారణ బదిలీలలో బదిలీ అయి న కానిస్టేబుళ్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం గోరంట్ల పట్టణ కేంద్రం లోని కేకే కంఫర్ట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది మిత్రులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ ఎస్ఐ బాబు



సేవా కాలమంతా క్రమశిక్షణ నిజాయితీ ప్రజా భద్రత పట్ల అంకితభావంతో పనిచేసి శాఖకు విశిష్ట సేవలందించారని కొనియాడారు. అలాగే బదిలీ అయిన కానిస్టేబుళ్లు గోరంట్ల ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వేగంగా స్పందిస్తూచట్టవ్యవస్థ పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. వారి సేవలను గుర్తిస్తూ శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేసి భవిష్యత్ సేవా ప్రయాణానికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# పీఎం సూర్య ఘర్ పథకంతో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వరం

### సౌర విద్యుత్ తో పర్యావరణానికి మేలు

### పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కోనసీమ/కొత్తపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ పథకం వారం లాంటిదని స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.శుక్రవారం బిళ్ళకుర్రు సబ్ స్టేషన్ వద్ద మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామా లకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన 11 కెవి లైన్ ట్రాన్స్ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్ ను ఎమ్మెల్యే బండారు ప్రారంభించి,అనంతరం కొత్తపేట గోగువారి పేటలో పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల్లో భాగంగా పీఎం సూర్య ఘర్ తరపున ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కేవీ ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో, సోలార్ పలకలు ఇంటిపై అమరుస్తున్నారన్నారు. దీనితో ఉచిత విద్యుత్ పొందడంతో పాటు ఇంకా విద్యుత్ మిగిల్తే విద్యుత్ సంస్థలకు విక్రయించి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ లో భాగంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 2కెవి విద్యుత్ సౌకర్యం కల్పనలో భాగంగా రూ.1.50లక్షల ఉచిత సౌర యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 2 కెవి కి సుమారు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి





అవుతుందని, ఎస్సి, ఎస్టీలు ఈ సౌర యూనిట్ ను ఉచితంగా పొందవచ్చున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు వినియోగించుకుంటున్న వాళ్ళు మొత్తం 12,243 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచితంగా సౌర యూనిట్ ఏర్పాటు చేస్తామని అధికారులు కోరారన్నారు. వారిలో 3,278 మంది ముందుకు వచ్చారన్నారు. వీరిలో 3,189 మంది ఎస్సీ లబ్ధిదారులు,89 ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరికీ రూ.1.50 లక్షల ఉచిత సౌర విద్యుత్ యూనిట్ వారి ఇంటి పై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరంతా 240 యూనిట్లు ఉచిత విద్యుత్తు సౌకర్యం పొందడమే కాకుండా రూ.200 నెలకు అద్దె కూడా పొందుతారన్నారు. పీఎం సూర్య ఘర్ ప్రాజెక్టులో ఉచితంగా సోలార్ ప్యానల్స్ పెట్టడంతో పాటు సంవత్సరానికి రూ.2400 అద్దె కూడా అందించడం జరుగుతుందన్నారు. ఉచితంగా కరెంటు పొందడంతో పాటు అద్దె కూడా పొందవచ్చ న్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ఎక్కువ మంది లబ్ధిదారులు ఆకర్షితులు కాకపో వడం సరి కాదన్నారు. అవగా హన లేక కొందరు ఈ పథకానికి దూరంగా ఉంటున్నారని, ఈ పథకం వల్ల ఎంతో లబ్ది జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి ఎటువంటి నష్టం లేకుండా విద్యుత్తు పొందవచ్చన్నారు. ఓసి, బిసి, ఈబీసీ తదితర ఇతర వర్గాలవారు 3కెవి సోలార్ ప్యానల్ వేసుకోవడం ద్వారా రూ.78,000 సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. రూ.1.20 లక్షల బ్యాంకు రుణ సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి అయితే ఆదాయం కూడా పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూర్య



## క్యూబా యుద్ధ బాధితుల కోసం...

# సిపిఎం విరాళాల సేకరణ

**- మానవతా భావంతో ముందుకు వచ్చిన కార్యకర్తలు**

**పుట్టపర్తి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** సోషలిస్టు సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న చిన్న దేశం క్యూబా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని, అలాంటి సంక్షోభ సమయంలో అంతర్జాతీయ మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టపర్తి సాయి



ఆరామంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పుట్టపర్తిలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల ముగింపు రోజున జిల్లా కమిటీ సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో క్యూబా దేశం ఎదుర్కొంటున్న యుద్ధ ప్రభావం, అక్కడి ప్రజల పరిస్థితులపై నాయకులు చర్చించారు. క్యూబా ఒక చిన్న సోషలిస్టు దేశంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్రమైన నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో భారతదేశంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో క్యూబా వైద్యులు మరియు ప్రభుత్వం మన దేశానికి అందించిన సహాయాన్ని గుర్తుచేశారు. వైద్య పరికరాలు, ఔషధాలు అందించడమే కాకుండా వైద్య సిబ్బందిని పంపించి సేవలందించిన క్యూబా దేశం పట్ల కృతజ్ఞతగా ఇప్పుడు మనం సహాయహస్తం చాచాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సైనిక చర్యల కారణంగా క్యూబాలో నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు ధ్వంసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. సేకరించిన నిధులను సహాయ నిధికి అందజేస్తామని వెల్లడించారు. క్యూబా వైద్య సేవలపై ఆధారపడిన ప్రాంతాలకు తిరిగి సహాయం అందేలా చేయడం కోసం పెద్ద ఎత్తున విరాళాలు సమీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని తమ వంతు సహాయం అందించారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, జివెల్ నరసింహులు, సాంబశివ, హరి, ప్రవీణ్, కోడూరు రామచంద్ర, జగన్, రాము, నాగార్జున, భాష, షబానా తదితరులు పాల్గొని మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు.

# ప్రజల అర్జీలకు తక్షణ పరిష్కారం

**- రిపీట్ కాకుండా చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అర్జీలు మళ్లీ మళ్లీ రిపీట్ కాకుండా అధికారులు




సమయానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఒకే సమస్య కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్స్, సదస్సులు నిర్వహిస్తూ "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భూ రీ సర్వే చేపట్టి, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం, ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

**- డైట్ విద్యార్థులకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మార్గదర్శనం**

**బుక్కపట్నం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్) కళాశాలలో నిర్వహించిన వీడ్కోలు వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ట్రైనీ ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.







ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. "ఓటమికి కుంగిపోకుండా గెలుపు కోసం నిరంతరం శ్రమించే తత్వమే మిమ్మల్ని విజేతలుగా నిలబెడుతుంది" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులతో కలెక్టర్ సరదాగా ముచ్చటిస్తూ, వారి భవిష్యత్తు ప్రణాళికలను తెలుసుకున్నారు. ఆయన సందేశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్న వారు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దండి మార్చ్ 2.0 సైకిల్ ర్యాలీకి

# స్వాగతం పలికిన కావలి రెడ్ క్రాస్

**కావలి ఏప్రిల్ 10సూర్య న్యూస్:** డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం వైబ్రాంట్స్ కలాం సంస్థ ప్రతినిధులు, ఈగిల్ టీం మరియు పోలీసు శాఖ సహకారంతో చేస్తున్న ఏప్రిల్ 6వ తేదీన తిరుపతిలో ప్రారంభమైన 1000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర 5వ రోజు శుక్రవారం కావలికి చేరింది. ఈ బృందానికి కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ భవనంలో






నిర్వహించిన కార్యక్రమంలో సైకిల్ ర్యాలీ బృందనాయకుడు విజయ్ కలాం మాట్లాడుతూ, గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగంతో దేశ యువత నిర్వీర్యం అవుతుందని, రాబోవు తరాలను కాపాడుకోవడానికి, డ్రగ్స్ రహిత భారత్ ను నిర్మించడం కోసం అందరూ చేతులు కలపాలని పేర్కొన్నారు. యువతలో డ్రగ్స్ వినియోగం కలిగించే శారీరిక, మానసిక, సామాజిక నష్టాల పట్ల పట్ల చైతన్యం కలిగించేందుకు, స్వాతంత్ర సాధనలో గాంధీజీ నిర్వహించిన దండి పాదయాత్ర స్ఫూర్తితో దండి మార్చ్ 2.0 పేరుతో సైకిల్ యాత్ర చేపట్టామని అన్నారు. తమ యాత్ర పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించడంతో పాటు, యాత్ర ముగింపులో పాల్గొంటానని మాట ఇచ్చారని అన్నారు. తమ సంకల్పానికి ఐజి ఆకే రవికృష్ణ నాయకత్వంలోని ఈగిల్ టీం, పోలీసు శాఖ సహకరిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంకు అధ్యక్షత వహించిన కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, గంజాయి మాఫియాకు ఎదురునిలిచి, ప్రాణాలను అర్పించిన ప్రజాకళాకారుడు పెంచలయ్య రగిలించిన స్ఫూర్తితో, కావలి రెడ్ క్రాస్ తో పాటు జన విజ్ఞాన వేదిక, ఐయంఏ, టీం సేవియర్స్, రోటరీ క్లబ్, జూనియర్, యాత్ రెడ్ క్రాస్ లు కావలిలో నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరిస్తూ, గంజాయి వినియోగంపై ప్రజావేగులుగా మారి పోలీసువారికి సమాచారమివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 1వ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మహ్మద్ ఖాసీం మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ బిడ్డలను, కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్చడంతో సరిపోదని, వారి కొరకు కొంతమంది సమయం కేటాయించి, వారిలో ఏమైనా మార్పులు కనిపిస్తే, పోలీసు శాఖకు తెలియపరచాలని అన్నారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేస్తున్న టీం సభ్యులు విజయ్ కలాం (ఫౌండర్), భాస్కర్,ఓరగంటి రంజిత్, రవి రేపాకుల,శ్రీను తోళ్ల, జహీర్ పాషా, ఫయాజ్ లను దండి యాత్ర 2.0 రాష్ట్ర కో ఆర్డినేటర్ రవి రాజు జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చేవూరు చిన్నాలను, ముఖ్య అతిధి సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఖాసీంను రెడ్ క్రాస్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దండి యాత్ర 2.0 ఉద్దేశ్యాలను తెలిపే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, టీం సేవియర్స్ ప్రణీత్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి హరనాథ్, విశ్రాంత యంఈఓ కల్లయ్య, ఆధ్వర్యంలో యువన్యాయవాదుల బృందం పాల్గొన్నారు.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన

**ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యం అనే శీర్షికకు స్పందించిన అధికారులు**

**కుప్పం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం అనే వార్త బుధవారం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో ప్రైవేటు విద్యాసంస్థలు





సూర్య

09 Apr 2026 - Page 11

www.suryavelugu.com - 8985586689

కుప్పంలో ప్రైవేటు విద్యాసంస్థలు

ఇష్టారాజ్యం..?

పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు..!

కుప్పం ఏప్రిల్ 08 సూర్య న్యూస్: మండలంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడులను నిర్వహించాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. అయినా కూడాఅదేమీ పట్టించుకోకుండా కుప్పంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సాయంత్రం నాలుగు గంటల వరకు తరగతి నిర్వహిస్తుంది. 9వ తరగతి పూర్తి చేసుకునిపదవ తరగతికి వెళ్లే విద్యార్థులకు రెండు పూట బడులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్ట రాజ్యంగా వ్యవహరించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయకుండా మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల పలు విమర్శలకు దారితీస్తుంది.ఇప్పటికైనా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇష్టారాజ్యం అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందిస్తూ చిత్తూరు జిల్లా విద్యా శాఖ అధికారి కుప్పం మండల విద్యాశాఖ అధికారులను రెండు పూటల తరగతిని ప్రైవేట్ పాఠశాలలో నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. అలాగే కుప్పం మండల విద్యాశాఖ అధికారి రాజారాం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే పాఠశాలల్లో ఒంటిపూట బడులను నిర్వహించాలని కుప్పం మండల విద్యాశాఖ అధికారి రాజారాం గురువారం తెలిపారు. ఎంఈఓ రాజారాం మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను రెండు పూటలా బడులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బడును మాత్రమే నిర్వహించాలని పేర్కొన్నారు. ఉదయం పూట మాత్రమే బడులు నిర్వహించాలని, మధ్యాహ్నం పూట పాఠశాలల్లో తరగతి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్ తనిఖీ...

**నేర నియంత్రణ, ప్రజా భద్రతపై ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి దృష్టి**

**తాడిపత్రి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా తాడిపత్రి సబ్‌డివిజన్ పరిధిలోని పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్‌ను తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి శుక్రవారం




తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును సమీక్షించారు. క్రైమ్ రివ్యూ నిర్వహించి నమోదైన కేసుల పురోగతిని పరిశీలించిన ఆయన, పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలపై నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, స్త్రీరక్ష, శక్తి యాప్‌లపై అవగాహన పెంపొందించి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని కట్టడి చేయడంతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, పెద్దపప్పూరు ఎస్ఐలు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు ద్రోహం

**రాయలసీమ ప్రయోజనాలే మా ప్రాధాన్యత: జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆవశ్యకతపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ





ప్రయోజనాల తాకట్టుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ప్రాజెక్టును అడ్డుకున్నాను" అని చెబుతుంటే, చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలని కాకాణి విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసం, 'ఓటుకు కోట్లు' కేసు వంటి వ్యక్తిగత అంశాల కోసం ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా రాయలసీమ ప్రయోజనాలను పొరుగు రాష్ట్రానికి చంద్రబాబు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయం గురించి మాట్లాడాలంటే రాజశేఖర్ రెడ్డి గారికి ముందు, ఆయన యుగం, ఆయన తర్వాత అని మూడు భాగాలుగా చూడవచ్చని కాకాణి పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 11 వేల నుండి 44 వేల క్యూసెక్కులకు పెంచి సీమకు అండగా నిలిచారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ ప్రాజెక్టును ఆపివేసి, సీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల రైతుల నోట్లో మట్టి కొట్టారు. చంద్రబాబు హయాంలో ఏ పథకం వచ్చినా అది స్కామ్‌లకే ప్రాధాన్యత ఇస్తుందని కాకాణి ఎద్దేవా చేశారు. గతంలో 'నీరు-చెట్టు' పేరుతో దోచుకున్నారు, ఇప్పుడు 'నీటి భద్రత' పేరుతో సరికొత్త దోపిడీకి శ్రీకారం చుట్టారు. చంద్రబాబు నిఘంటువులో మిషన్ అంటే కమీషన్ అని అర్థం. వాస్తవాలకు దూరంగా చంద్రబాబు ప్రగల్భాలుహైదరాబాద్‌ను తానే కట్టానని, కంప్యూటర్‌ను తానే కనిపెట్టానని చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదమని, ఆయన మాటలు వింటే కులీ కుతుబ్ షా ఆత్మ కూడా ఘోషిస్తుందని విమర్శించారు. ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటిని నిల్వ చేసి రైతులకు అందించాల్సిన బాధ్యతను విస్మరించి, కేవలం అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారంపైనే బాబు దృష్టి పెట్టారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కాకాణి స్పష్టం చేశారు. చంద్రబాబు చేస్తున్న ఈ ద్రోహాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని, పార్టీలకతీతంగా రైతు సంఘాలతో కలిసి దీర్ఘకాలిక పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు. జగన్ మోహన్ రెడ్డి గారి పట్ల పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారని ఆయన విమర్శించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com